News Daily

ఎడిటర్ :

B. ఉపేందర్

cknews7484@gmail.com

Visit in :
www.cknewstv.in

CK
చంద్ర కాంత్

NEWS

తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :288 | ఖమ్మం | గురువారం, నవంబర్ 19, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



కృష్ణా జలాలపై
బీఆర్ఎస్‌ది తప్పుడు ప్రచారం

- తెలంగాణ నీటి వాటాలో చుక్క నీటిని కూడా వదులుకోం
- బీఆర్ఎస్ హయాంలో ఏపీకి అధికంగా కృష్ణా జలాల వినియోగం
- కాంగ్రెస్ వచ్చాక తెలంగాణకే ఎక్కువ నీటి వినియోగం

హైదరాబాద్

తెలంగాణ నదీ జలాల విషయంలో రాష్ట్ర ప్రయోజనాలను ఏమాత్రం వదులుకునే ప్రసక్తే లేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణా జలాల వినియోగంపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోనే ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కంటే ఎక్కువగా కృష్ణా జలాలను వినియోగించుకుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారిందని, ఏపీ కంటే తెలంగాణే అధికంగా - మిగతా3లో

అర్హా కుటుంబాలన్నింటికీ బీమా భద్రత

- ఇందిరమ్మ బీమాకు ప్రత్యేక నమోదు కేంద్రాలు
- ప్రతి అర్హ కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా..
- ప్రత్యేక యాప్, ఆన్‌లైన్ ద్వారా నమోదు
- నెల రోజుల పాటు నమోదు ప్రక్రియ..
- గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో ప్రత్యేక కేంద్రాలు



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. రాష్ట్రంలోని అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తోంది. ఇందుకోసం ప్రత్యేక యాప్‌తో పాటు ఆన్‌లైన్ నమోదు సౌకర్యాన్ని కూడా అందుబాటులోకి తీసుకురానుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నవంబర్ 19న సిద్దిపేటలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో సీఎస్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పథకం - మిగతా3లో



సీజేఐపై అనుచిత వ్యాఖ్యలు..
న్యాయవాదికి సుప్రీంకోర్టు ధిక్కరణ నోటీసులు

- న్యాయవ్యవస్థపై ఆరోపణల నేపథ్యంలో చర్యలు
- వివరణ ఇవ్వాలని ఆదేశం.. 2027 జనవరి 20కు తదుపరి విచారణ



భారత్ వ్యతిరేక ప్రచారానికి
రాహుల్‌గాంధీ నాయకత్వం

- కొలంబియా యూనివర్సిటీలో దేశ ఆర్థిక వ్యవస్థపై వ్యాఖ్యలతో రాజకీయ దుమారం
- విదేశాలకు వెళ్లినప్పుడల్లా తప్పుడు వ్యాఖ్యలు

ఓటరు నమోదుకు మరో అవకాశం

- డిసెంబర్ 22కు తుది జాబితా
- ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను మరోసారి సవరించిన ఎన్నికల సంఘం
- డిసెంబర్ 15 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల పరిష్కారం



హైదరాబాద్

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అర్హులైన ఓటర్లకు కేంద్ర ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించింది. తెలంగాణ సహా ఏడు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను మరోసారి సవరించింది. గతంలో నవంబర్ 30గా నిర్ణయించిన తుది ఓటరు జాబితా ప్రచురణ తేదీని డిసెంబర్ 22కు మార్చింది. నోటీసుల జారీ, క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారానికి డిసెంబర్ 15 వరకు గడువు ఇచ్చింది. ఎన్నికల సంఘం నవంబర్ 17న జారీ చేసిన తాజా షెడ్యూల్ ప్రకారం.. తెలంగాణలో నోటీసుల ప్రక్రియ, క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారం డిసెంబర్ 15 వరకు కొనసాగనున్నాయి. తుది ఓటరు జాబితాను డిసెంబర్ 22న ప్రచురించనున్నారు. గతంలో ఈ ప్రక్రియ నవంబర్ 26తో ముగియాల్సి ఉండగా, తుది జాబితా నవంబర్ 30న విడుదల చేయాలని నిర్ణయించారు. తాజా నిర్ణయంతో మరోసారి గడువు మారింది. ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని - మిగతా3లో

ఆయుష్మాన్ భారత్‌లో భారీ మార్పులు!

- 23 నుంచి 112కు పెరగనున్న ప్యాకేజీలు
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో మరిన్ని చికిత్సలు
- 89 కొత్త వైద్య సేవలకు ప్రతిపాదన
- చిన్నచిన్న వ్యాధులకు స్థానికంగానే వైద్యం
- హిస్టరెక్టమీ నుంచి గ్లకోమా వరకు చికిత్సలు
- ఆస్పత్రుల అభివృద్ధికి అదనపు నిధులు





మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది
లతీఫ్ భట్ హతం

- మసీదులో దాక్కున్నా వదలని భద్రతా బలగాలు..
- లొంగిపోవాలని కోరినా నిరాకరణ
- రూ.15 లక్షల రివార్డు ప్రకటించిన ఉగ్రవాది కథకు తెర..
- ఆపరేషన్‌ను అభినందించిన అమిత్ షా

ఏపీలో లేని క్రాప్ హాలిడే తెలంగాణకు ఎందుకు?

- 90 టీఎంసీల నీటి తరలింపుపై అభ్యంతరం
- 510 అడుగుల దిగువ నుంచి నీటి సేకరణపై ప్రశ్నలు
- రేవంత్, ఉత్తమ్ సమాధానం చెప్పాలి
- పాలమూరు ప్రాజెక్టులపై కాంగ్రెస్ నిర్లక్ష్యం
- కృష్ణా జలాల కోసం బీఆర్ఎస్ న్యాయపోరాటం
- నీటి హక్కుల కోసం ప్రజా ఉద్యమానికి సిద్ధం



హైదరాబాద్

తెలంగాణ నీటి హక్కులు, పాలమూరు జిల్లాలో నెలకొన్న కరవు పరిస్థితులు, నాగార్జునసాగర్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు కృష్ణా జలాల తరలింపు అంశాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి పాలమూరు జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతున్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల - మిగతా3లో


మోదీ పాలనలో సామాన్యుడి కంచం చిన్నదైంది!



- ధరల పెరుగుదలపై కేంద్రంపై ఖర్గే ఫైర్
- కనీస అవసరాలకూ కష్టమే
- నిత్యావసరాల ధరలకు రెక్కలు
- దేశ పురోగతికి కొలమానం ప్రసంగాలు కాదు
- ధరల నియంత్రణపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- భారీగా పెరిగిన టోకు ద్రవ్యోల్బణం
- ఇంధనం, ఆహార ధరల ప్రభావం

భారత్-జపాన్ బంధానికి ఇదే సరైన సమయం!

- ప్రపంచ పరిణామాలతో మారుతున్న అంతర్జాతీయ వ్యవస్థ
- కొవిడ్, యుద్ధాలతో సరఫరా వ్యవస్థలకు సవాళ్లు
- తక్కువ ఖర్చు కంటే విశ్వసనీయతకే పెద్దపీట
- జపాన్ పెట్టుబడులకు భారత్ ఆకర్షణీయ గమ్యం
- సెమీకండక్టర్లు, కీలక ఖనిజాల్లో భాగస్వామ్యం



అర్హా కుటుంబాలన్నింటికీ బీమా భద్రత

-మొదటిపేజీ తరువాయి

అమలుకు అవసరమైన ఏర్పాట్లు, లబ్ధిదారుల గుర్తింపు, నమోదు ప్రక్రియ, ప్రచారం తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అర్హులైన కుటుంబాలు ఎవరూ పథకం పరిధి నుంచి తప్పిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

గ్రామాల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలు

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం వివరాలను నమోదు చేసేందుకు గ్రామ పంచాయతీల్లో, పట్టణ ప్రాంతాల్లోని మున్సిపల్ వార్డుల్లో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ప్రజలు తమ వివరాలను సులభంగా నమోదు చేసుకునేలా ఈ కేంద్రాలు పనిచేయనున్నాయి. వీటితో పాటు ప్రత్యేక యాప్, ఆన్‌లైన్ విధానంలోనూ నమోదు చేసుకునే అవకాశం కల్పించనున్నారు. దీనివల్ల ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గడంతో పాటు నమోదు ప్రక్రియ వేగవంతం కానుంది.

రూ.2 లక్షల బీమా నుంచి రూ.5 లక్షలకు పెంపు

ప్రస్తుతం వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా వేర్వేరుగా అమలవుతున్న జీవిత బీమా పథకాలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యంగా నేత, గౌడ, కార్మిక, మత్స్యకార వర్గాలకు ప్రస్తుతం అందిస్తున్న రూ.2 లక్షల జీవిత బీమా మొత్తాన్ని ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం పరిధిలో రూ.5 లక్షలకు పెంచనున్నట్లు సీఎస్ వెల్లడించారు. ఈ నిర్ణయంతో ఆయా వృత్తులపై ఆధారపడే కుటుంబాలకు మరింత ఆర్థిక భరోసా లభించనుంది.



నెల రోజుల పాటు నమోదు ప్రక్రియ

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం నమోదు కార్యక్రమం సుమారు నెల రోజుల పాటు కొనసాగనుంది. ఈ వ్యవధిలో అర్హులైన కుటుంబాలన్నింటినీ గుర్తించి వారి వివరాలను నమోదు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం జిల్లా కలెక్టర్లు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సీఎస్ సూచించారు. నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశం

పథకం ప్రయోజనాలు, నమోదు విధానం, అర్హతలకు సంబంధించిన వివరాలను ప్రజలకు తెలియజేసేందుకు విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ప్రత్యేక నమోదు కేంద్రాల ద్వారా సహకారం అందించాలని స్పష్టం చేశారు.

పారదర్శకతకు ప్రాధాన్యం

నమోదు ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా, సమర్థంగా జరగాలని సీఎస్ పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వివిధ శాఖల పరిధిలో ఉన్న బీమా పథకాల వివరాలను సమీకరించి, ఇందిరమ్మ కుటుంబ బీమా పరిధిలోకి తీసుకొచ్చే ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.

పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా

కుటుంబంలో సంపాదించే వ్యక్తికి అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడకుండా బీమా రక్షణ కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశంగా ప్రభుత్వం పేర్కొంటోంది. రూ.5 లక్షల జీవిత బీమా రక్షణతో అర్హ కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. పథకం విజయవంతంగా అమలైతే రాష్ట్రంలోని అనేక కుటుంబాలకు భరోసా లభించే అవకాశం ఉంది.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో నమోదు ప్రక్రియ కీలకంగా మారనుంది. ప్రత్యేక యాప్, ఆన్‌లైన్ సదుపాయాలు, గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో నమోదు కేంద్రాల ఏర్పాటు ద్వారా అర్హులందరికీ పథకం చేరువ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

ఓటరు నమోదుకు మరో అవకాశం..



-మొదటిపేజీ తరువాయి

కారణంగా ముసాయిదా ఓటరు జాబితాలో చోటు దక్కని ఓటర్లకు కూడా మరో అవకాశం కల్పించారు. గైర్హాజరు, వలస వెళ్లినవారు, మరణించినవారు, డూప్లికేట్ ఓటర్లుగా గుర్తించిన (ఏఎస్‌డీడీ) కేటగిరీలోని ఓటర్ల కోసం ప్రత్యేకంగా ఫారాల పంపిణీ, సేకరణ చేపట్టనున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా నవంబర్ 18లోగా ఫారాలను సిద్ధం చేయాలి. నవంబర్ 18 నుంచి 30 వరకు వాటిని పంపిణీ చేసి, తిరిగి సేకరించాలి. అందిన ఫారాల పరిశీలన, పరిష్కారాన్ని డిసెంబర్ 10లోగా పూర్తి చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది.

తెలంగాణలో 73.39 లక్షల మంది ఏఎస్‌డీడీ కేటగిరీలో

ఎస్ఐఆర్ ప్రారంభానికి ముందు తెలంగాణ ఓటరు జాబితాలో 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్యుమరేషన్ దశలో 2,64,87,213 మంది ఫారాలు సమర్పించగా.. మిగిలిన 73,39,235 మందిని ఏఎస్‌డీడీ కేటగిరీలో గుర్తించారు. వీరికి సంబంధించి ఫారాల సేకరణ, పరిశీలనకు తాజా షెడ్యూల్‌లో అవకాశం కల్పించారు. మరోవైపు, ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించిన వారిలో వివరాల్లో వ్యత్యాసాలు లేదా 2002 ఓటరు జాబితాతో మ్యాపింగ్ సమస్యలు ఉన్నవారికి నోటీసులు జారీ చేశారు. వారిలో చాలామందికి విచారణ ప్రక్రియ పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు.

ఏడు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మార్పులు

తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ, మహారాష్ట్ర, నాగాలాండ్, హరియాణా, జార్ఖండ్‌లలోనూ ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం సవరించింది. ఈ ప్రాంతాల్లో క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారానికి డిసెంబర్ 15ను, తుది ఓటరు జాబితా ప్రచురణకు డిసెంబర్ 22ను గడువుగా నిర్ణయించింది.

బీఎల్ఓను సంప్రదించండి

ఎన్యుమరేషన్ ఫారం సమర్పించని అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎన్నికల అధికారులు సూచిస్తున్నారు. తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తెలుసుకోవడానికి స్థానిక బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ)ను సంప్రదించవచ్చు. సందేహాలు, సహాయం కోసం 1950 టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని సూచించారు. తుది జాబితా ప్రచురణ తర్వాత కూడా అర్హులైన వారు ఓటరు నమోదుకు నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది.

కృష్ణా జలాలపై బీఆర్ఎస్‌ది తప్పుడు ప్రచారం

-మొదటిపేజీ తరువాయి


నీటిని వినియోగించుకుందని విపరించారు. కృష్ణా జలాల అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఉత్తమ్ తెలిపారు. తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ తప్పుడు సమాచారం అందిస్తూ గందరగోళం సృష్టిస్తోందని విమర్శించారు. రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటా విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, తెలంగాణ ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ హయాంలో ఏపీకే అధిక నీటి వినియోగం

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కృష్ణా నది నుంచి ఆంధ్రప్రదేశ్ 4,460 టీఎంసీల నీటిని తరలించగా, తెలంగాణ 1,993 టీఎంసీలను మాత్రమే వినియోగించుకుందని మంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతి కాలంలో ఏపీ 98.16 టీఎంసీల నీటిని తరలించగా, తెలంగాణ 122.74 టీఎంసీలను వినియోగించుకుందని వివరించారు. ఈ లెక్కల ప్రకారం ఏపీ కంటే తెలంగాణ 24 టీఎంసీలకు పైగా నీటిని అధికంగా వినియోగించుకుందని తెలిపారు.

ఏపీ 1.8 టీఎంసీల తరలింపు పనులకు వ్యతిరేకం

కేంద్ర జల్ జీవన్ మిషన్ తాగునీటి పథకం కింద ఆంధ్రప్రదేశ్ 1.8 టీఎంసీల నీటిని తరలించే పనులకు



శ్రీకారం చుట్టిందని ఉత్తమ్ వెల్లడించారు. ఈ పనులను తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని తెలిపారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)కి తమ అభ్యంతరాలను తెలియజేశామని చెప్పారు. ఆ పనులు నిలిపివేయించేందుకు అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నామని స్పష్టం చేశారు.

ఏపీ నేతలతో లాలూచీ పడే ప్రసక్తే లేదు

తెలంగాణ నీటి ప్రయోజనాల విషయంలో తమ ప్రభుత్వం రాజీపడబోదని ఉత్తమ్ అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పార్టీలతో, నాయకులతో లాలూచీ పడిందని విమర్శించారు. తాము మాత్రం రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకే ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. నీటి వినియోగానికి సంబంధించిన వాస్తవ గణాంకాలను ప్రజల ముందుంచుతున్నామని, బీఆర్ఎస్ ఇకనైనా దుష్ప్రచారం ఆపాలని హితవు పలికారు.

సోనియా పల్లే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు

సోనియా గాంధీ ఆత్మకథపై కేటీఆర్ చేసిన విమర్శలపైనా ఉత్తమ్ స్పందించారు. సోనియా గాంధీ చొరవ లేకపోతే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగేది కాదని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ మనసులో ఉండటం వల్లే ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు మార్గం సుగమమైందన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ నేతలు అనుభవిస్తున్న పదవులు, ఆస్తులు, సంపదకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కూడా ఒక కారణమని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఏర్పాటులో సోనియా పాత్రను స్వయంగా కేసీఆర్ అసెంబ్లీలో ప్రస్తావించారని ఉత్తమ్ గుర్తుచేశారు.

నీటి అంశంపై రాజకీయ వాగ్వాదం

కృష్ణా జలాల వినియోగం, ఆంధ్రప్రదేశ్ చేపట్టిన నీటి తరలింపు పనులు, తెలంగాణ హక్కుల అంశాలపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ వాగ్వాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి చర్చకు దారితీశాయి.

ఎస్ఎల్‌బీసీ సొరంగం పనుల్లో వేగం..
విదేశీ యంత్రాలతో తవ్వకాలు



నాగర్‌కర్నూల్: శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం తవ్వకం పనులు వేగం పుంజుకున్నాయి. గత ఏడాది ఫిబ్రవరిలో సొరంగంలో జరిగిన ప్రమాదం అనంతరం నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించిన అధికారులు.. రెండో దశ తవ్వకాలను లక్ష్యానికి అనుగుణంగా ముందుకు తీసుకెళ్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విదేశీ యంత్రాలను వినియోగిస్తూ పనులను వేగవంతం చేస్తున్నారు. ఇప్పటివరకు రెండో దశలో ఇరువైపులా కలిపి 951 మీటర్ల తవ్వకం పూర్తయింది. మరో ఐదు నుంచి ఆరు రోజుల్లో వెయ్యి మీటర్ల మైలురాయిని చేరుకునే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

43.9 కిలోమీటర్ల సొరంగం

ఎస్ఎల్‌బీసీ సొరంగం మొత్తం పొడవు 43.931 కిలోమీటర్లు. ప్రమాదం జరగడానికి ముందే అవుట్‌లెట్ వైపు 20.815 కిలోమీటర్లు, ఇన్‌లెట్ వైపు 13.887 కిలోమీటర్ల మేర తవ్వకాలు పూర్తయ్యాయి. మిగిలిన పనులను పూర్తి చేసేందుకు రెండో దశలో తవ్వకాలను ఈ ఏడాది ఫిబ్రవరి 16న తిరిగి ప్రారంభించారు. ప్రస్తుతం ఇరువైపులా పనులు కొనసాగుతున్నాయి.

తవ్వకాల వేగం పెంపు

రెండో దశ పనులు ప్రారంభమైన తొలినాళ్లలో రోజుకు సగటున 3 నుంచి 6 మీటర్ల వరకు మాత్రమే తవ్వకాలు జరిగాయి. ప్రస్తుతం ఆధునిక యంత్రాల వినియోగంతో రోజుకు 10 నుంచి 14 మీటర్ల వరకు తవ్వకాలు చేపడుతున్నారు. దీంతో కిలోమీటరు తవ్వకం మైలురాయిని త్వరలోనే చేరుకోనున్నారు. అడ్వాన్స్‌డ్ టన్నెలింగ్ మెథడ్ విత్ అబ్జర్వేషన్ టెక్నిక్స్ (ఏటీఎంటీ)తో పాటు బ్లాస్టింగ్ పద్ధతిని అనుసరిస్తున్నారు. ఇన్‌లెట్ వైపు తవ్వకాలకు అటంకంగా మారిన షియర్ జోన్‌ను కూడా అధిగమించినట్లు అధికారులు వెల్లడించారు.

జపాన్ నుంచి ఆధునిక యంత్రాలు

సొరంగం పనులను వేగవంతం చేసేందుకు జపాన్ నుంచి ప్రత్యేకంగా త్రీ ఆర్మ్ బూమర్ యంత్రాలను దిగుమతి చేసుకున్నారు. ఆగస్టులో తెప్పించిన తొలి యంత్రాన్ని మన్నెవారిపల్లి (అవుట్‌లెట్) వైపు వినియోగిస్తున్నారు. తాజాగా దోమలపెంట (ఇన్‌లెట్) వైపు తవ్వకాల కోసం మరో యంత్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ యంత్రానికి హైడ్రాలిక్ వ్యవస్థతో పనిచేసే మూడు యాంత్రిక చేతులు ఉంటాయి. ఇవి రాతి పొరల్లో వేగంగా డ్రిల్లింగ్ చేసేందుకు, బ్లాస్టింగ్‌కు అవసరమైన రంధ్రాలు చేయడానికి ఉపయోగపడతాయి.

శిథిలాల తొలగింపునకు తక్కువ సమయం

గతంలో సుమారు ఆరు మీటర్ల మేర డ్రిల్లింగ్, బ్లాస్టింగ్ పూర్తయ్యాక వెలువడిన రాతి శిథిలాలను తొలగించేందుకు దాదాపు 35 గంటల సమయం పట్టేది. ప్రస్తుతం ఆధునిక ఎలక్ట్రిక్ లోడర్లు, డంపర్ల వినియోగంతో ఈ పనిని 25 గంటల్లోపే పూర్తి చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇరువైపులా త్రీ ఆర్మ్ బూమర్లను వినియోగించడం వల్ల డ్రిల్లింగ్ పనుల్లో మరింత వేగం పెరగనుంది.

భద్రతకు ప్రాధాన్యం

సొరంగం పనుల్లో వేగంతో పాటు కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇప్పటికే అధికారులను ఆదేశించారు. ప్రమాదం పునరావృతం కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ పనులు కొనసాగించాలని సూచించారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ బృందాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఆధునిక యంత్రాలు అందుబాటులోకి రావడంతో తవ్వకాల వేగం పెరిగినా.. భౌగోళిక పరిస్థితులు, రాతి పొరల స్వభావాన్ని పరిగణనలోకి తీసుకుని భద్రతా ప్రమాణాల మేరకు పనులు కొనసాగించాల్సి ఉంది.

ఏపీలో లేని క్రాప్ హాలిడే తెలంగాణకు ఎందుకు?

-మొదటిపేజీ తరువాయి

శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పట్టించుకోవడం లేదని విమర్శించారు.

నాగార్జునసాగర్ నుంచి 90 టీఎంసీల తరలింపా?

నాగార్జునసాగర్ నుంచి సుమారు 90 టీఎంసీల కృష్ణా జలాలను తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రయత్నిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. విజయపురి సౌత్ సమీపంలో సొరంగం, నీటి మళ్లింపు వ్యవస్థ నిర్మాణ పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. జల్ జీవన్ మిషన్ కింద తాగునీటి పథకంగా చెబుతున్నప్పటికీ, నిర్మాణాల పరిమాణం, నీటి తరలింపు సామర్థ్యంపై అనుమానాలు ఉన్నాయని అన్నారు. సుమారు 1,658 కిలోమీటర్ల పైపులైన్ వ్యవస్థ, 510 అడుగుల స్థాయి వద్ద నీటి తీసుకునే ఏర్పాట్లపై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు.

సాగర్‌లో నీటి మట్టం తగ్గిన పరిస్థితుల్లోనూ నీటిని తీసుకెళ్లే అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్మాణాలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ), కేంద్ర ప్రభుత్వం లేదా ఇతర సంబంధిత సంస్థల అనుమతులు ఉన్నాయా? అని ప్రశ్నించారు.

తెలంగాణ ప్రభుత్వానికి ఏమాత్రం పట్టింపు లేదా?

ఆంధ్రప్రదేశ్ నీటిని తరలించే ప్రయత్నాలను అడ్డుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. అక్టోబర్‌కు ముందే ఈ అంశంపై ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేసిందా? మిగిలిన నీటిని తాగునీటి అవసరాలకు కేటాయించాలని కోరిందా? అనే విషయాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్‌తో పాటు నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల తాగునీటి అవసరాలకు కృష్ణా జలాల్లో ఎంత కేటాయించారో వెల్లడించాలని కోరారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల్లో ప్రస్తుతం ఎంత నీటిని నిల్వ ఉంచుతున్నారో ప్రజలకు తెలియజేయాలని అన్నారు.

ఏపీలో సాగు.. తెలంగాణలో క్రాప్ హాలిడే ఎందుకు?

నాగార్జునసాగర్ కుడి కాలువ పరిధిలో ఆంధ్రప్రదేశ్ రైతులు పంటలు సాగు చేస్తుండగా, తెలంగాణ వైపు ఎడమ కాలువ పరిధిలో క్రాప్ హాలిడే పరిస్థితులు ఎందుకు ఏర్పడ్డాయని కేటీఆర్ ప్రశ్నించారు. ఒకే ప్రాజెక్టు పరిధిలో రెండు రాష్ట్రాల్లో భిన్నమైన పరిస్థితులు ఉండటానికి కారణమేంటని నిలదీశారు. సాగర్ నుంచి నీటిని తరలిస్తుంటే నల్గొండ జిల్లాకు చెందిన మంత్రులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం



విఫలమైందని, నీటి కొరత కారణంగా రైతులు పంటలు సాగు చేయలేని పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈ అంశంపై తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.

పాలమూరుకు బీఆర్ఎస్ హయాంలో 8 లక్షల ఎకరాలకు నీళ్లు

ఉమ్మడి పాలమూరు జిల్లాలో గతంలో కరవు, వలసలు ప్రధాన సమస్యలుగా ఉండేవని కేటీఆర్ గుర్తుచేశారు. కృష్ణా నది జిల్లాలో సుమారు 300 కిలోమీటర్ల మేర ప్రవహిస్తున్నప్పటికీ సాగునీటి ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, జూరాల, తుమ్మిళ్ల వంటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసిందని చెప్పారు. కేసీఆర్ హయాంలో పాలమూరు ప్రాంతంలో సుమారు 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని కేటీఆర్ పేర్కొన్నారు. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందడంతో ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి కూడా కూలీలు పాలమూరుకు వచ్చి పనులు చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు.

తుమ్మిళ్లతో ఆర్డీఎస్‌కు రక్షణ

రాజోలిబండ మళ్లింపు పథకం (ఆర్డీఎస్) పరిధిలోని ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేసిందని కేటీఆర్ తెలిపారు. గతంలో పెండింగ్‌లో ఉన్న పలు సాగునీటి ప్రాజెక్టులను తమ ప్రభుత్వం పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొచ్చిందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని అడ్డుకునేందుకు కాంగ్రెస్ నేతలు కోర్టుల్లో కేసులు వేశారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే లక్షలాది ఎకరాలకు సాగునీరు, పలు గ్రామాలకు తాగునీరు అందే అవకాశం ఉందని పేర్కొన్నారు.

బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారు?

తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ రాష్ట్ర నీటి హక్కుల విషయంలో కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం లేదని కేటీఆర్ విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ చేపడుతున్నట్లు ఆరోపిస్తున్న నీటి తరలింపు పనులపై కేంద్రం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. కేఆర్ఎంబీ ద్వారా సంబంధిత నిర్మాణాలపై సమీక్ష జరిపించి, అనుమతుల వివరాలను వెల్లడించాలని కోరారు.

కేఆర్ఎంబీకి లేఖ.. అవసరమైతే న్యాయపోరాటం

ఆంధ్రప్రదేశ్ చేపడుతున్న నీటి తరలింపు ప్రయత్నాలను నిలిపివేయాలని కోరుతూ బీఆర్ఎస్ తరఫున కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు లేఖ రాయనున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. అవసరమైతే న్యాయస్థానాలను ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ నీటి హక్కుల విషయంలో తమ పార్టీ రాజీపడబోదని అన్నారు.

నల్గొండ, పాలమూరులో ప్రజా ఉద్యమం

కృష్ణా జలాల అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో బహిరంగ సభలు నిర్వహించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. రైతులు, ప్రజలను చైతన్యపరిచి నీటి హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిస్తామని చెప్పారు. ఈ అంశంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో చర్చించి తదుపరి కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు.

బంధం రేగడ్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారు.

- గ్రామాల అభివృద్ధికి పునాది వేసిన నాయకుడు కేసీఆర్ -- గ్రామీణ ప్రగతికి బీఆర్ఎస్ పాలనలో పెద్దపీట



సికె.న్యూస్. నేరడిగొండ:ఈ రోజు నేరడిగొండ మండలంలోని బంధం రేగడ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే గారికి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ భవనం అనేది కేవలం ఒక నిర్మాణం మాత్రమే కాదని, గ్రామ ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే వేదికగా, ప్రభుత్వ పాలన ప్రజలకు చేరువయ్యే కేంద్రంగా నిలుస్తుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామాల సమగ్ర అభివృద్ధికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయించడం, పల్లె ప్రగతి కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్యం, పచ్చదనం, అంతర్గత రహదారులు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేశారని పేర్కొన్నారు.కేసీఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ గ్రామాలు దేశానికే ఆదర్శంగా నిలిచేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, గ్రామీణ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేశామని తెలిపారు.బంధం రేగడ్ గ్రామ ప్రజలకు నూతన గ్రామ పంచాయతీ భవనం అందుబాటులోకి రావడం సంతోషకరమని, గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

ఆడే గజేందర్ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సామాజిక కార్యకర్త ఎన్.టి. రమణ



సికె.న్యూస్. నేరడిగొండ:నేరడిగొండ మండలం కుమారి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త (చేయూత ఫౌండేషన్ చైర్మన్) ఎన్.టి. రమణ గారు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ ఆడే గజేందర్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారుఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తోందని, ప్రజా సేవ చేయాలనే ఆలోచనతో పార్టీలోకి వస్తున్న ప్రతి ఒక్కరికీ సముచిత గుర్తింపు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుమార్రిూజూ చైర్మన్ మందుల రమేష్, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సాబ్లే కైలాష్, నారాయణ, నేరడిగొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సురేష్,నేరడిగొండ మండల ప్రధాన కార్యదర్శి మహిపాల్ సింగ్, సీనియర్ నాయకులు మురళి గౌడ్,బుక రాములు,మౌలానా,యండి సద్దాం,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 చెల్లించాలి



నవంబర్ (18) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.
జీవో నెంబర్ 51ను సవరించి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి
గ్రామపంచాయతీల్లో ఎన్నో సంవత్సరాలుగా ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ట్రేడ్ యూనియన్ కోఆర్డినేషన్ సెంటర్ (టీ యు సి సి) జిల్లా నాయకులు చిరంజీవి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని, ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 చెల్లించాలి.
కార్మికుల సమస్యల పరిష్కారానికి జీవో నెంబర్ 51ను సవరించాలి.
ప్రతి కార్మికుడికి గ్రామపంచాయతీ ద్వారా గుర్తింపు (ఐడీ) కార్డులు ఇవ్వాలి.
ప్రతి నెల సబ్బులు, కొబ్బరి నూనె, బెల్లం, ఇతర నిత్యావసర వస్తువులు అందించాలి.
కార్మికులకు గ్లౌజులు, స్వెటర్లు, షూస్, చెప్పులు అందించాలి.
రాజకీయ నాయకుల ఒత్తిళ్ల నుంచి కార్మికులకు విముక్తి కల్పించాలి.
ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలి.
గ్రామపంచాయతీల్లో అదనంగా పనిచేసిన పనికి అదనపు వేతనం చెల్లించాలి.
కార్మికులకు పని భద్రత, గౌరవం కల్పించాలి.గ్రామాల పరిశుభ్రత కోసం, ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల శ్రమను ప్రభుత్వం గుర్తించాలని, వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని చిరంజీవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గ్రామపంచాయతీ కార్మికులు దయానంద్ మైపాల్ ప్రమోద్ అంజి రాములు బాలయ్య మాణిక్యం దావీద్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

యువతలోని ప్రతిభకు యువజన ఉత్సవాలు చక్కని వేదిక

- రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి ఆదిలాబాద్‌కు గుర్తింపు తీసుకురావాలి
- జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను ప్రారంభించిన ఎంపీ గోడం నగేష్, కలెక్టర్ రాజర్షి షా



సికె.న్యూస్. ప్రతినిధి. ఆదిలాబాద్:ఆదిలాబాద్ యువతలో దాగి ఉన్న సృజనాత్మకత, కళా నైపుణ్యాలను వెలికితీసేందుకు యువజన ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతూ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎంపీ గోడం నగేష్ పిలుపునిచ్చారు.బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను ఎంపీ గోడం నగేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, జిల్లా కలెక్టర్ రాజర్షి షా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ.. యువత పోటీతత్వాన్ని అలవర్చుకుని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగినప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, నృత్యాలకు ఎంతో ప్రాచీన చరిత్ర ఉందని, పురాతన దేవాలయాల్లోని శిల్పకళలోనూ మన పూర్వీకుల కళా వైభవం, నృత్యరీతులు ప్రతిబింబిస్తాయని వివరించారు. గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుతూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు.పోటీల్లో పాల్గొనేటప్పుడు అందుబాటులో ఉన్న సమయాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని తమలోని ప్రతిభను సంపూర్ణంగా ప్రదర్శించాలని సూచించారు. 1998లో ఆదిలాబాద్‌లో జాతీయ స్థాయి యువజన ఉత్సవాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేస్తూ, ప్రస్తుత ఉత్సవాల్లో పాల్గొంటున్న యువతీయువకులు జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిల వరకు విజేతలుగా నిలిచి అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. యువతలోని ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించడంతోపాటు వారిలో సృజనాత్మకతను పెంపొందించేందుకు యువజన ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీధి నాటకాలు, జానపద గీతాలు, నృత్యాలు, వ్యాసరచన, చిత్రలేఖనం, కవితా రచన తదితర విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన వారికి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. బాలికలు వివిధ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని, బాలురు సైతం అన్ని రంగాల్లో తమ నైపుణ్యాలను ప్రదర్శించాలని సూచించారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ నిరంతరం తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని అన్నారు. యువత నైపుణ్యాభివృద్ధికి స్టెప్ ద్వారా అవసరమైన శిక్షణ కార్యక్రమాలను అందిస్తున్నామని తెలిపారు.అనంతరం యువతీయువకులు ప్రదర్శించిన వివిధ కళారూపాలు, నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.
ఈ కార్యక్రమంలో సీఈఓ స్టెప్ సతీష్, పోటీల న్యాయ నిర్ణేతలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, యువతీయువకులు తదితరులు పాల్గొన్నారు.

పొద్దుటూరు గ్రామంలో నేడు సాయంత్రం 5గంటలకు అయ్యప్ప స్వాముల నగర సమకీర్తన కార్యక్రమం.

స్వామి శరణం శరణం అయ్యప్ప



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. ప్రొద్దుటూరు గ్రామంలో సాయంత్రం 5 గంటలకు అయ్యప్పస్వాముల నగర సంకీర్తన కార్యక్రమం మంగళ వాయిద్యములతో అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో అశేష జనవాహిని మధ్య గ్రామంలోనీ పురవీధులలో అంగరంగ వైభవంగ జరగబోతుంది
ఈ కార్యక్రమం అనంతరం గ్రామ పెద్దలు శ్రీ పెంట్యాల పుల్లయ్య స్వామి వారి అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం శ్రీ ఉలి విశ్వనాథం గురుస్వామి వారి ఆధ్వర్యంలో అత్యంత భారీ ఎత్తున అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వాముల సంగీత గానామృతంతో భక్తిశ్రద్ధలతో ఎంత ఉత్సాహభరితంగా ఆశేష జన వాహిని మధ్య ప్రొద్దుటూరు గ్రామంలోని శ్రీ శబరి కళ్యాణ మండపం లో జరగబోతోంది కావున అయ్యప్ప స్వాములు గ్రామ ప్రజలు భక్తులు వేలాదిగా ఈ నగర సంకీర్తన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని శ్రీ అయ్యప్ప స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము
పెంట్యాల పుల్లయ్య స్వామి గుర్రం రమేష్ స్వామి

కాంగ్రెస్ హామీలు నీటి మూటలే.. మూడేళ్ల పాలనలో ప్రజలకు నిరాశే!



- పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో రాజకీయ పక్షపాతం తగదు.
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు తీవ్ర విమర్శలు.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని నవంబర్ 18..చింతకాని మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో లచ్చయ్య నివాసంలో ప్రెస్ మీట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు విమర్శించారు. ఆరు గ్యారంటీలు, 13 డిక్లరేషన్లు, 400 హామీల పేరుతో ప్రజలకు ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వాటిని విస్మరించిందని ఆరోపించారు. పేరుకు ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టిందని విమర్శించారు.
కొత్త పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీలో గ్రామ సర్పంచులకు కనీస సమాచారం ఇవ్వకుండా, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు తెలియజేయకుండా అర్ధరాత్రి సమయంలో కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా పత్రాలు పంపిణీ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ప్రజలచే ఎన్నుకోబడిన సర్పంచులకు కనీస గౌరవం ఇవ్వకుండా వ్యవహరించడం సరికాదన్నారు. ప్రభుత్వ పథకాలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే అందిస్తున్నట్లుగా ప్రచారం చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు.
ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలోనూ రాజకీయ పక్షపాతం చూపుతున్నారని, కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికి ప్రాధాన్యత ఇస్తూ నిజమైన నిరుపేదలు, గుడిసెల్లో నివసించే పేదలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. అర్హత ఉన్న ప్రతి పేదవాడికి పార్టీలు, జెండాలతో సంబంధం లేకుండా ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.
ఎన్నికల సమయంలో రూ.2 వేల పింఛన్‌ను రూ.4 వేలకు పెంచుతామని, రైతులకు ఎకరానికి ఏడాదికి రూ.15 వేల రైతుబంధు, కౌలు రైతులకు రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. మహిళలకు ఇచ్చిన హామీలు కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళితబంధు వంటి పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులైన కుటుంబాలకు అందించామని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు.
ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని లింగాల కమల్ రాజు డిమాండ్ చేశారు. పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో పక్షపాత ధోరణిని విడనాడి పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలని కోరారు.
ఈకార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు మంకెన రమేష్, బొడ్డు వెంకట రామారావు, వంకాయలపాటి వెంకట లచ్చయ్య, గురజాల హనుమంతరావు, గడ్డం శ్రీను, బండి రామారావు, సర్పంచులు కొండూరి పరిశుద్ధ రావు, చాపలమడుగు వీరబాబు, కోపూరి నవీన్, నాదెండ్ల వెంకటేష్, మాజీ సర్పంచులు కాలింగ డేవిడ్, సోమ నాగేశ్వరరావు, తునికిపాటి పూర్ణచంద్రరావు, ఉపసర్పంచ్ ప్రసాదు, నాయకులు పాపినేని రంగారావు, నల్లమోతు రాంబాబు, బత్తుల వెంకటేశ్వర్లు, పల్లపు అంకాలు, అంబటి వెంకటి, చలువాది లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలకు బజార్ హత్నూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ఎంపిక



సికె.న్యూస్. బజారత్నూర్:మంచిర్యాల జిల్లా మందమర్రి లో నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-17 నెట్‌బాల్ క్రీడా పోటీలలో ఆదిలాబాద్ జట్టు ద్వితీయ స్థానం సాధించి సత్తా చాటింది. ఈ పోటీలలో బజార్ హత్నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన నలుగురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, త్వరలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు.
రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థుల వివరాలు:
పి. ప్రీతి (10వ తరగతి)
యం. ఉజ్వల (10వ తరగతి)
యం. పవన్ (10వ తరగతి)
సీహెచ్. రవి (9వ తరగతి)
ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జే భూమన్న, ఉపాధ్యాయ బృందం ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా విద్యార్థులు మరింత మెరుగైన ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు వారు ఆకాంక్షించారు.
రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులను గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు.

జగన్నాధపురం గ్రామంలో నూతనంగా చేయుట పెన్షన్ మంజూరు.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.మండల పరిధిలో జగనాధపురం గ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్న మరియు ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో నూతన పెన్షన్ పట్టాలు ఇవ్వడం జరిగినది.లి
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద నిరుపేద మరియు అర్హులైన ప్రజలకు అండగా నిలుస్తూ నూతనంగా చేయూత పెన్షన్లు మంజూరు చేసింది. దీంతో ఎన్నో రోజులుగా పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించునుంది. ప్రభుత్వం అందిస్తున్న ఈ సంక్షేమ పథకాలు పేద కుటుంబాల జీవనానికి ఎంతో తోడవునున్నాయి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కిఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి . గ్రామ ప్రజలు కృతజ్ఞత తెలియజేశారు ఈ కార్యక్రమానికి:-మండల నాయకులు. సర్పంచ్. ఉప సర్పంచ్. వార్డు సభ్యులు. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ప్రజలు పాల్గొనడం జరిగినది.

బీసీ మంత్రి మధిరకు వస్తున్నారని తెలిసి.. ముందురోజే పెన్షన్ల పంపిణీ ఎందుకు?

బీసీ మంత్రికి అవమానమా? భట్టి విక్రమార్క నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుల తీరుపై మధిర బీఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం!

మధిర నవంబర్ 18(సికె న్యూస్)మధిర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ పర్యటన సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలపై మధిర బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. మంత్రి పర్యటనకు ముందురోజే నూతన పెన్షన్ల మంజూరు పత్రాలను పంపిణీ చేయడం, మంత్రి సమక్షంలో జరగాల్సిన కార్యక్రమాన్ని ముందుగానే ముగించడం వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయా అంటూ కాంగ్రెస్ నాయకత్వాన్ని ప్రశ్నించింది.మంత్రి రాకముందే పెన్షన్ పత్రాల పంపిణీ.. అసలు ఆంతర్యమేమిటి?లిబీసీ వర్గానికి చెందిన మంత్రి ఈరోజు మధిరకు వస్తున్నారని తెలిసి.. ఆయన సమక్షంలో పంపిణీ చేయాల్సిన పెన్షన్ మంజూరు పత్రాలను నిన్ననే హడావుడిగా పంపిణీ చేయడం వెనుక ఉద్దేశం ఏమిటి మంత్రి పర్యటనకు ఒకరోజు ముందే పంపిణీ కార్యక్రమాన్ని ముగించాల్సిన అవసరం ఏమొచ్చిందని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు.మధిర మున్సిపాలిటీలో 510 మందికి, మధిర మండల పరిధిలో 643 మందికిలి నూతన పెన్షన్లు మంజూరైనట్లు ప్రకటించారు. అర్హులకు పెన్షన్లు అందించడం స్వాగతించదగ్గ విషయమే అయినప్పటికీ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పర్యటనకు ముందే పంపిణీ కార్యక్రమాన్ని ముగించడం పలు అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు.ఏ హోదాలో పంపిణీ చేశారు.. మంత్రి సమక్షంలో జరగాల్సిన కార్యక్రమాన్ని ముందే ఎందుకు ముగించారు?మంత్రి సమక్షంలో జరగాల్సిన కార్యక్రమాన్ని ముందుగానే ముగించాల్సిన అధికారం మీకెవరిచ్చారు? ఏ హోదాలో మీరు పెన్షన్ పత్రాలను పంపిణీ చేశారు?లిలి జిల్లా ఇన్‌చార్జి మంత్రి పర్యటనకు ఒకరోజు ముందే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం వెనుక కారణాలను కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది.

మొన్న కొండా సురేష్‌పై చర్యలు.. నేడు బీసీ మంత్రికి అవమానమనే విమర్శలు!

మధిర కాంగ్రెస్‌లో వరుసగా చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలు, నాయకుల మధ్య ఆధిపత్య పోరు, అంతర్గత విభేదాలుబహిర్గతమవుతున్నాయని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు.లిలి మొన్న కొండా సురేష్‌పై చర్యలు, నేడు జిల్లా ఇన్‌చార్జి మంత్రికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదనే విమర్శలు కాంగ్రెస్‌లో ఏం జరుగుతుందో స్పష్టం చేస్తున్నాయని మండిపడ్డారు.

భట్టి సొంత నియోజకవర్గంలోనే ఇన్‌చార్జి మంత్రికి గౌరవం లేదా? కాంగ్రెస్ నాయకుల తీరుపై బీఆర్ఎస్ మండిపాటు!లిలి

డిప్యూటీ సీఎం సొంత నియోజకవర్గంలోనే జిల్లా ఇన్‌చార్జి మంత్రికి తగిన గౌరవం, ప్రాధాన్యత ఇవ్వలేదనే విమర్శలు రావడం కాంగ్రెస్ నాయకుల రాజకీయ సంస్కృతికి నిదర్శనమని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు.ఒక బీసీ మంత్రి వస్తున్నప్పుడు ఆయనకు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత స్థానిక నాయకులపై లేదా? ప్రభుత్వ కార్యక్రమాలను నాయకుల ఆధిపత్య పోరుకు వేదికగా మార్చడం ఎంతవరకు సమంజసం?లి అని ప్రశ్నించారు.ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను రాజకీయ ప్రచారానికి, నాయకుల వ్యక్తిగత ఆధిపత్య ప్రదర్శనలకు వేదికగా మార్చడం సరికాదని హితవు పలికారు. పెన్షన్లు ప్రజల హక్కు.. వాటిని రాజకీయ నాయకుల వ్యక్తిగత ప్రతిష్ఠ, ఆధిపత్య పోరాటాలకు ఉపయోగించుకోవడం తగదులి అని పేర్కొన్నారు.ఈ పరిణామాలను మధిర బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది.లిలి

ఈ సమావేశంలో 19వ వార్డు కౌన్సిలర్ వై.వి. వెంకట అప్పారావు, పట్టణ ఉపాధ్యక్షుడు అరిగే శ్రీనివాసరావు, కొండా మేస్త్రి, చిదిరాల రాంబాబు, నాగలవంచ రామారావు, సైదా తదితరులు పాల్గొని కాంగ్రెస్ నాయకుల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు.









మధిర ప్రజలకు కావాల్సింది రాజకీయ ఆధిపత్య పోరు కాదు.. గౌరవప్రదమైన పాలన, అభివృద్ధి, పారదర్శకత!లిలి

మంత్రి గౌరవాన్ని కాపాడలేని నాయకత్వం.. ప్రజా కార్యక్రమాలను రాజకీయాలకు వాడుకోవడం ఎంతవరకు సమంజసం?లిమధిర ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. నాయకుల అహంకార రాజకీయాలకు, అవమానకర ధోరణులకు ప్రజలే తగిన సమాధానం చెబుతారు!లి

--- మధిర బీఆర్ఎస్ పార్టీలిలి

ధర్మసాగర్ రైతులకు నూతన ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



సీకే న్యూస్ నవంబర్ 18 బుధవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు -- పీఏసీఎస్ ఆధ్వర్యంలో పటిష్ట ఏర్పాట్లుస్థానిక ధర్మసాగర్ రైతులకు మద్దతుగా ధర్మసాగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధర్మసాగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాచర్ల జ్యోతి ఏలీయా ప్రారంభించారు.

రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరకు విక్రయించుకునేలా కొనుగోలు కేంద్రంలో అవసరమైన ఏర్పాట్లు చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం తూకం, కొనుగోలు, రవాణా తదితర ప్రక్రియలను సజావుగా నిర్వహించేందుకు పీఏసీఎస్ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని, రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సమయంలో రైతులకు అవసరమైన సహకారం అందించేందుకు సిబ్బంది, హమాలీలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొంతం కొమురమ్మ, పాలకవర్గ సభ్యులు మేకల సాంబరాజు, మాల్కిరెడ్డి మమత రణధీర్, ముజ్జు, చిలుక ప్రతిభ, జాలిగాపు కళ్యాణి శ్యామ్, బెల్లం ప్రేమ్ యాదవ్, పోలుమారి మౌనిక రణధీర్, పుట్ట లావణ్య ప్రదీప్, గ్రామ శాఖ అధ్యక్షులు గంటె సాంబరాజు, ఏనుమాముల డైరెక్టర్ ఎం.డి. సబెరా బేగం, యాసిన్ మియా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.అలాగే పీఏసీఎస్ ధర్మసాగర్ డైరెక్టర్లు బొడ్డు లెనిన్, జంగా వీరయ్య, పీఏసీఎస్ ధర్మసాగర్ సెక్రటరీ పింగిలి రాజిరెడ్డి, ధర్మసాగర్ పీపీసీ సెంటర్ ఇన్‌చార్జి బొడ్డు ప్రభుదేవ్ వంశీ, కార్యాలయ సిబ్బంది ఆవుల కుమారస్వామి, కలకోటి మురళీకృష్ణ, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.రైతుల పంటకు మద్దతు ధర, పారదర్శక కొనుగోళ్లు, సకాలంలో సేవలు అందించడమే లక్ష్యంగా ధర్మసాగర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు..

ఉత్సాహంగా ప్రారంభమైన ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి బాలబాలికల అండర్--14 కబడ్డీ పోటీలు



మధిర నవంబర్ 18(సికె న్యూస్)మధిర పట్టణంలోని టీవీఎం ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఖమ్మం జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య (గా+ఖీ) ఆధ్వర్యం అఅలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి అండర్--14 బాలబాలికల కబడ్డీ పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.

మధిర మండల విద్యాశాఖ అధికారి సీహెచ్. శ్రీహరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సుజాత ముఖ్య అతిథిగా హాజరై ఎస్‌జీఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం టీవీఎం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యజిత్ క్రీడా పోటీలను ప్రారంభించారు.

ఈ పోటీలలో ఖమ్మం జిల్లాలోని 21 మండలాల నుంచి 220 మంది బాలురు, 220 మంది బాలికలు కలిపి మొత్తం 440 మంది క్రీడాకారులు, సుమారు 100 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి వై. చిన్ని మాట్లాడుతూ జిల్లా స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాలబాలికల జట్లను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి కబడ్డీపోటీలకుపంపించనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో, క్రమశిక్షణతో పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా నిర్వాహకులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కార్తీకమాసం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం మధిర డిపో నుంచి ప్రత్యేక బస్సులు



మధిర నవంబర్ 18(సికె న్యూస్)కార్తీకమాసం సందర్భంగా శివాలయాలను దర్శించుకునే భక్తుల సౌకర్యార్థం ఎ+ూ=ుజ మధిర డిపోలి ఆధ్వర్యంలో పంచారామాలు, అన్నవరం, అరుణాచలం, శ్రీశైలం, యాదాద్రి, వేములవాడ, శబరిమల యాత్రలకులి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు మధిర డిపో మేనేజర్ ఒక ప్రకటన లో తెలిపారు.

పంచారామాల యాత్ర:

2026 నవంబర్ 22, 29 తేదీలతో పాటు డిసెంబర్ 6వలి తేదీన ప్రతి ఆదివారం రాత్రి 8 గంటలకు మధిర నుంచి పంచారామ క్షేత్రాలైన అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోటలి కు ప్రత్యేక డీలక్స్ బస్సులునడపబడతాయి.ఆన్లైన్ రిజర్వేషన్ కొరకు సర్వీస్ నంబర్ 98927.అదేవిధంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా నవంబర్ 23వ తేదీన కూడా ప్రత్యేక డీలక్స్ బస్సు సౌకర్యం కల్పించబడుతుంది.

చార్జీల వివరములు(రాను పోను చార్జీ) పెద్దలకు రూ.2,000/- పిల్లలకు రూ.1,020/- లిఅన్నవరం యాత్ర:లికార్తీకమాసం సందర్భంగా నవంబర్ 22, 29 తేదీలతో పాటు డిసెంబర్ 6వ తేదీన ప్రతి ఆదివారం రాత్రి 8 గంటలకు మధిర నుంచి అన్నవరం క్షేత్రానికి ప్రత్యేక డీలక్స్బస్సులునడపబడతాయి.

ఆన్లైన్ రిజర్వేషన్ నెంబర్: 98918

చార్జీల వివరములు(ఒకవైపు ఛార్జ్ మాత్రమే)

పెద్దలకు రూ.770/-

పిల్లలకు రూ.430/-

శబరిమల యాత్రకు ప్రత్యేక బస్సులు:

శబరిమల యాత్రకు వెళ్లే అయ్యప్ప భక్తుల కోసం మధిర డిపో నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయబడుతున్నాయి.

36 మంది ఒక బ్యాచ్‌గా వస్తే సూపర్ లగ్జరీ బస్సు, ఏర్పాటు చేస్తారు.ఇద్దరు మణికంఠ స్వాములకు, ఇద్దరు వంట మనుషులకు, సహాయకునిగా ఒక వ్యక్తికి సీట్లు లేకుండా ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించబడుతుంది. అలాగే గురుస్వామి బస్సు బుక్ చేస్తే గురు స్వామికి ఉచిత ప్రయాణం కల్పించబడును. గురుస్వామి ఒక బస్సు కంటే ఎక్కువ బస్సులుబుక్ చేస్తే యాత్రారోజుల బట్టి గురుస్వామికి రూ.300/- ఇవ్వబడును.

భక్తుల కోరిక మేరకు శ్రీశైలం, వేదాద్రి ,వేములవాడ, అరుణాచలం, గోల్డెన్ టెంపుల్ మొదలైన పుణ్యక్షేత్రాలకు 40 మంది అంతకంటే ఎక్కువ మంది ఉంటే ఏరోజైనా బస్సు సౌకర్యం కల్పించబడును.లి

భక్తులు, ప్రయాణికులు ఈ ప్రత్యేక బస్సు సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

మరిన్ని వివరాలు, ముందస్తు రిజర్వేషన్ల కోసం క్రింది ఫోన్ నంబర్లను సంప్రదించగలరు.

9908166892, 9866208233, 9908367066, 9959225961

బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు

యువ నాయకులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారు.



సికె.న్యూస్. నేరడిగొండ:ఈ రోజు నేరడిగొండ మండల కేంద్రంలోని తన నివాసంలో బీజేపీ పార్టీకి చెందిన కొకస్ మన్నూర్ గ్రామ యువ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా యువ నాయకులు జాదవ్ సుధాకర్, కదం సంబాజీ, జాదవ్ నితిన్, మరోతి, మధుకర్, ప్రకాష్‌లకు గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారు గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంపై నమ్మకంతో యువత పార్టీలో చేరడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేసీఆర్ గారు చేసిన కృషి, ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.యువత రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, గుర్తింపు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రాధాన్యత.. సంక్షేమ పథకాలన్నీ పేదల గడపకు చేరాలి



మధిర నవంబర్ 18(సికె న్యూస్)రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి వాకటి శ్రీహరి అన్నారు. మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్‌లో నూతనంగా మంజూరైన దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వితంతువుల పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను మహిళల పేరుతో మంజూరు చేయడం ద్వారా వారికి ఆర్థిక భద్రత కల్పిస్తున్నామన్నారు. మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకుల ద్వారా రూ.20 లక్షల వరకు రుణాలు అందించే అవకాశం కల్పిస్తున్నామని, సంఘ సభ్యురాలు మరణిస్తే రూ.2 లక్షల బీమా సౌకర్యం కూడా అందిస్తున్నామని వివరించారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా మహిళలకు నేరుగా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.గతంలో కొత్త రేషన్ కార్డులు, పింఛన్ల మంజూరులో జాప్యం జరిగిందని, తమ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు చర్యలు తీసుకుంటోందని అన్నారు. రాష్ట్రంలో పండించిన సన్నబియ్యాన్ని ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారాఅందిస్తున్నామని, ప్రతి కుటుంబానికి ఆరు కిలోల చొప్పున బియ్యం సరఫరా చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.సంక్షేమ పథకాల అమలులో పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ విధానమని మంత్రి స్పష్టం చేశారు. మహిళల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం మరింత ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వం అధికారులు,ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు,లబ్ధి దారులు పాల్గొన్నారులి.

కౌన్సిలర్ దోర్నాల శిరీష చేతుల మీదుగా అర్హులకు పెన్షన్ మంజూరు పత్రాలు పంపిణీ



మధిర నవంబర్ 18(సికె న్యూస్)మధిర నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క సహకారంతో ఒకటో వార్డు జిలుగుమాడు గ్రామంలో ఒంటరిమహిళలు,వితంతువులు, దివ్యాంగులు తదితర అర్హులైన లబ్దిదారులకు పింఛన్లు మంజూరు చేయించి అట్టి మంజూరు పత్రాలను కౌన్సిలర్ శిరీష వెంకట రవి కాంగ్రెస్ పార్టీ 1వార్డ్ నాయకులతో కలిసి అర్హులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దోర్నాల నాగమురళిలి కాంగ్రెస్ పార్టీ నాయకులు దోర్నాల మణిబాబు,కొత్తపల్లి రాంబాబు, దోర్నాల కుటుంబరావు, కోట శ్రీను, దోర్నాల సంతోష్, వేల్పుల కృష్ణ, పాపకంటి రమేష్, దోర్నాల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవ మా లక్ష్యం

శభాష్ అనిపించుకున్న మోడల్ స్కూల్ విద్యార్థులు



సికె.న్యూస్. బజార్హత్నూర్:బజార్‌హత్నూర్): ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జడ్పీ కాన్ఫరెన్స్ హాల్‌లో యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాలలో బజార్‌హత్నూర్ మోడల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు తమ ప్రతిభతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సోలో మరియు తెలంగాణ డప్పుల జానపద నృత్యం, జానపద పాటలు ప్రేక్షకులను ఎంతగానో అలరించి, అందరి ప్రశంసలు అందుకున్నాయి.ఈ సందర్భంగా మోడల్ స్కూల్ సంగీత ఉపాధ్యాయులు, సకల కళా డైరెక్టర్ కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ..."యువజన సర్వీసుల శాఖ నిర్వహించిన ఈ కార్యక్రమంలో మా పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రదర్శన ఇచ్చి ప్రశంసలు పొందడం చాలా ఆనందంగా ఉంది. విద్యార్థులలో దాగి ఉన్న కళాత్మక సృజనాత్మకతను వెలికితీయడం, వారిని చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రోత్సహించడం వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన పెద్దలు మా విద్యార్థి కళాకారులను ప్రత్యేకంగా అభినందించడం గర్వకారణం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు అవకాశం కల్పించి ప్రోత్సహించిన మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ప్రేమ్ కుమార్ గార్లకు, సహకరించిన సంగీత ఉపాధ్యాయులు ఆనంద్, తిరుపతి శ్యామల గార్లకు మరియు ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

పేదల పాలిట వరం.. సీఎం సహాయ నిధి:

- వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1.50లక్షల విలువైన ఎల్వోసీ చెక్కు అందజేత
- సర్పంచ్ జువ్వి నర్సింహ్మా



సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) నవంబర్ 18:నిరుపేదల పాలిట సీఎం సహాయనిధి వరంలాంటిదని సర్పంచ్ జువ్వి నర్సింహ్మా అన్నారు. చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన కొంతం లక్ష్మారెడ్డికి రూ.1.50లక్షల విలువైన ఎల్ ఓ సి చెక్కును బుధవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జువ్వి నర్సింహ్మా మాట్లాడుతూ గ్రామానికి చెందిన కొంతం లక్ష్మారెడ్డి గత కొంతకాలంగా మోకాళ్ళ నొప్పులతో బాధపడుతూ నడవలేక పోతున్నాడన్నారు. బాధితుడు తన అనారోగ్యం విషయాన్నీ తెలపడంతో, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లానన్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వైద్య ఖర్చులకు గాను ముందస్తుగా రూ.1.50లక్షల విలువైన ఎల్ ఓ సి చెక్కును మంజూరు చేశారన్నారు. ఎల్ఓసి చెక్కు మంజూరు చేయించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ బత్తుల శ్రీహరి, 4వ వార్డు సభ్యుడు రాచకొండ భార్గవ్, మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉప సర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఊదరి శంకర్, ఐతరాజు లింగస్వామి, చెన్నోజు విజయ్ చారి, గ్రామస్తులు గుర్రం రవీందర్, దాసరి భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో పేరు లేని వారికి మరో అవకాశం

- ఏఎస్డీడీ ఓటర్ల నమోదుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి
- డిసెంబర్ 22న తుది ఓటరు జాబితా ప్రచురణ
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సికె.న్యూస్. ఆదిలాబాద్:ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఖ×=) ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు లేని ఏఎస్డీడీ ఓటర్లకు తిరిగి పేరు నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏఎస్డీడీ ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియ నవంబర్ 18 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు, డిసెంబర్ 10లోగా ఫారాల పరిశీలన పూర్తి చేయనున్నట్లు తెలిపారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ, పరిష్కార గడువును డిసెంబర్ 15 వరకు పొడిగించగా, తుది ఓటరు జాబితాను డిసెంబర్ 22న ప్రచురించనున్నట్లు వెల్లడించారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో పరిశీలించుకోవాలని, పేరు లేని వారు అవసరమైన పత్రాలతో సంబంధిత బూత్ స్థాయి అధికారిని (దీూా) సంప్రదించి నమోదు చేసుకోవాలని సూచించారు. సందేహాల నివృత్తికి ఎన్నికల సంఘం టోల్ ఫ్రీ నంబర్ 1950ను సంప్రదించాలని కలెక్టర్ కోరారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 లోగో, మస్కట్, బ్రోచర్ లను ఆవిష్కరించిన రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖల మంత్రి వాకిటి శ్రీహరి

- డిసెంబర్ 11 నుంచి 22 వరకు తెలంగాణలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్
- జాతీయ స్థాయి క్రీడా పోటీలకు తెలంగాణ వేదిక కావడం గర్వకారణం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను దేశ క్రీడా రాజధానిగా తీర్చిదిద్దడమే లక్ష్యం... మంత్రి వాకిటి శ్రీహరి
- గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రత్యేక కృషి
- ఖేలో ఇండియా నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఏర్పాట్లు



ఖమ్మం/మధిర, నవంబర్ - 18
మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ లో బుధవారం రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ తో కలిసి, తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 11 నుంచి 22 వరకు నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026కు సంబంధించిన లోగో, మస్కట్, బ్రోచర్ లను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, ప్రతిష్టాత్మకమైన ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వడం రాష్ట్రానికి దక్కిన గొప్ప గౌరవమని అన్నారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో క్రీడా మౌళిక సదుపాయాలను అభివృద్ధి చేయడంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.
డిసెంబర్ 11 నుంచి 22 వరకు జరిగే ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే క్రీడాకారులు, కోచ్‌లు, అధికారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.
క్రీడలు కేవలం పతకాల సాధనకే పరిమితం కావని, యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు దోహదపడతాయని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ యువత చదువులతోపాటు క్రీడల్లోనూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు.
క్రీడల్లో తెలంగాణ సత్తా చాటుదాం.. ఖేలో ఇండియాను విజయవంతం చేద్దాం! అని మంత్రి అన్నారు.
ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 విజయవంతానికి క్రీడాకారులు, క్రీడాభిమానులు, యువత, ప్రజలందరూ భాగస్వాములు కావాలని మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల అధికారి తుంబూరు సునీల్ కుమార్, ఇంచార్జ్ డీఆర్డీవో శిరీష, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. పురందర, జిల్లా మత్స్య శాఖ అధికారి మల్లేశం, మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సాధినేని సుజాత, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మత్తెపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, మధిర మున్సిపల్ కమిషనర్ సామ్యూల్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాతో ప్రతి అర్హత కుటుంబానికి ఆర్థిక భరోసా



- అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ అందించాలి
- నమోదు ప్రక్రియలో అర్హులెవరూ మిగిలిపోకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలి
- జిల్లాలో అన్ని గ్రామాలు, పట్టణ వార్డుల్లో నమోదు శిబిరాలకు ఏర్పాట్లు పూర్తి
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

సికె.న్యూస్. ప్రతినిధి. ఆదిలాబాద్:ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. అర్హత కలిగిన ఏ ఒక్క కుటుంబం కూడా పథకం ప్రయోజనానికి దూరం కాకుండా సమగ్ర కార్యాచరణతో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.
బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుపై సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఆకస్మికంగా మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడమే పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రతి కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన సంపాదించే ఒక వ్యక్తిని బీమా పరిధిలోకి తీసుకోవాలని, కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదించే వారు ఉంటే ఎవరిని ఎంపిక చేసుకోవాలనేది కుటుంబ సభ్యులే నిర్ణయించుకునే అవకాశం కల్పించాలని సూచించారు. కుల, మత, ఆదాయ భేదాలు లేకుండా అర్హులందరికీ పథకం ప్రయోజనం అందించాలని, బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని స్పష్టం చేశారు. రేషన్ కార్డుల ఆధారంగా కుటుంబాలను గుర్తించడంతో పాటు రేషన్ కార్డుల్లో పేర్లు లేని వారు, రేషన్ కార్డులు లేని కుటుంబాలకు కూడా ప్రత్యేక దరఖాస్తు విధానం ద్వారా నమోదు అవకాశం కల్పించాలని తెలిపారు. ఆధార్ ఆధారిత పుట్టిన తేదీ, కుటుంబ సభ్యులు, నామినీల వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని, మీ సేవ కేంద్రాల ద్వారా కూడా అవసరమైన సేవలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, జిల్లాలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీల ఆధ్వర్యంలో నమోదు ప్రక్రియ చేపట్టనున్నట్లు వివరించారు. పథకం అమలుపై ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. మండల స్థాయి అధికారులు, వార్డు అధికారులకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రామాణిక కార్యాచరణ విధానంపై (ఎస్ఓపీ) శిక్షణ అందిస్తామని పేర్కొన్నారు. నమోదు ప్రక్రియ వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎంపీడీవోలు, మున్సిపాలిటీలకు ప్రత్యేక లాగిన్ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలోని ప్రతి నమోదు శిబిరంలో ఇంటర్నెట్ కనెక్షన్, ప్రింటర్, స్కానర్ వంటి సాంకేతిక సదుపాయాలు ఏర్పాటు చేశామని, అన్ని గ్రామాల్లో శిబిరాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ముందుగా నింపిన దరఖాస్తు ఫారాలను కూడా శిబిరాల్లో అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది, మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖల సమన్వయంతో ప్రతి అర్హ కుటుంబానికి పథకంపై అవగాహన కల్పించి, నమోదు ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ఆర్ఎస్ చిత్రు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఐటీడీఏ పీఓ మంద మకరంద్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ముఖ్య కార్యకర్తల సమావేశం,



చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలతో సిద్దిపేట బహిరంగ సభ విజయవంతం చేయాలి,
మండల చైర్మెన్ కాశబోయిన భాస్కర్ అధ్వర్యంలో సమావేశం

(సీ కే న్యూస్) చేగుంట,దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ చైర్మెన్ కాశబోయిన భాస్కర్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షులు భాస్కర్,రాజా గౌడ్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజా సంకల్ప సభ కార్యక్రమం గురువారం సిద్దిపేటలోనిర్వహించనున్నారు. ఈ సభను విజయవంతం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి చేర్చడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం అందుకు చేగుంట మండలం నుంచి పెద్ద ఎత్తున ప్రతి గ్రామాల నుండి ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాయకులు, కార్యకర్తలు ప్రజలు తరలి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలే కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు. ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు బాధ్యతగా పని చేసి సభకు ప్రజలను సమీకరించాలని వారు కోరారు, మండల అధ్యక్షులు భాస్కర్, రెడ్డిపల్లి పిఏసిఎస్ చైర్మన్ పరమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్స్ ముజామీల్, ఆంజనేయులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం శ్రీనివాస్, సర్పంచ్ సాయికుమార్, మండల యూత్ అధ్యక్షులు మోహన్, సీనియర్ నాయకులు పూర్ర ఆగం, ఉప సర్పంచ్ చౌదరి శ్రీనివాస్, యూత్ నాయకులు శ్రీకాంత్, ఉప సర్పంచ్ ప్రశాంత్, సతీష్,నలిన్, ప్రశాంత్, రాజు, స్వామి గౌడ్, రమేష్,వివిధ గ్రామల అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గంజాయి నిందితుడు అరెస్టు, రిమాండ్.

- 22 గ్రాముల గంజాయి స్వాధీనం.
- బేల బస్టాండ్ సమీపంలో తనిఖీలలో లభ్యమైన గంజాయి.
- గంజాయి రహిత జిల్లా నిర్మాణానికి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి.
- జైనథ్ సిఐ జి శ్రావణ్

సికె.న్యూస్.ఆదిలాబాద్ :గతంలో బేల మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గంజాయి తరలిస్తుండగా అనుమానస్పదంతో తనిఖీలు నిర్వహించగా నిందితుడు బాది గ్రామానికి చెందిన జ్ఞానేశ్వర్ వద్ద 22 గ్రాముల గంజాయి లభ్యమైనట్టు, ఇతనిపై బేల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి న్యాయస్థానం అనుమతితో ఈరోజు అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు జైనథ్ సిఐ జి శ్రావణ్ తెలిపారు. గంజాయి తాగిన సేవించిన వ్యాపారం చేసిన పండించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి పండించిన వారికి ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు చేయడం జరుగుతుందని గంజాయి రహిత జిల్లా నిర్మాణానికి ప్రజలు ప్రతి ఒక్కరు యువత ముందుండి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మధు కృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఐదుగురు వ్యక్తులు అరెస్ట్ -- 1 ఎన్ఆర్ 65 గ్రాముల గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం.

జి నరేష్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ విక్రయాలు, వినియోగంపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో తేదీ 17-11-2026 రాత్రి చింతకాని మండలం తుమ్మలమ్మ చెరువు కట్ట వద్ద ఎస్ఐ జి. నరేష్ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా,అనుమానాస్పదంగా కనిపించిన ఐదుగురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారించగా, వారి వద్ద గంజాయి ఉన్నట్లు గుర్తించారు.
వారి వద్ద నుండి మొత్తం 1 కేజీ 65 గ్రాముల ఎండు గంజాయిని, సుమారు రూ.53,250/- విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా నేరానికి ఉపయోగించిన నాలుగు సెల్‌ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలను కూడా స్వాధీనం చేసుకున్నారు.
ఈ కేసులో కొమ్ము ప్రణయ్, పెశెట్టి శ్రీశాంత్, మహ్మద్ అబ్దుల్ ఆదిల్, షేక్ అక్మల్, పెనుగొండ సాయిలను అదుపులోకి తీసుకున్నారు. వీరికి గంజాయి సరఫరా చేస్తున్న టీన్ను ఏ వినయ్, షఫీ, జావేద్, ఖాజా మరియు శ్రీకాంత్, ప్రకాష్ నగర్ సాయి అను వ్యక్తుల వివరాలపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది.
గంజాయి వంటి మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చింతకాని ఎస్ఐ జి. నరేష్ తెలిపారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 లోగో, మస్కట్, బ్రోచర్ ఆవిష్కరించిన మంత్రి వాకిటి శ్రీహరి

- డిసెంబర్ 11 నుంచి 22 వరకు తెలంగాణాలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్
- జాతీయ స్థాయి క్రీడా పోటీలకు తెలంగాణ వేదిక కావడం గర్వకారణం -- మంత్రి వాకిటి శ్రీహరి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను దేశ క్రీడా రాజధానిగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రత్యేక కృషి
- ఖేలో ఇండియా నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఏర్పాట్లు



మధిర, ఖమ్మం జిల్లా:సి కే న్యూస్:తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 11 నుంచి 22 వరకు నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026కు సంబంధించిన లోగో, మస్కట్, బ్రోచర్‌ను రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఖమ్మం జిల్లా మధిరలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, ప్రతిష్టాత్మకమైన ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వడం రాష్ట్రానికి దక్కిన గొప్ప గౌరవమని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.

డిసెంబర్ 11 నుంచి 22 వరకు జరిగే ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే క్రీడాకారులు, కోచ్‌లు, అధికారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.క్రీడలు కేవలం పతకాల సాధనకే పరిమితం కావని, యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు దోహదపడతాయని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ యువత చదువులతోపాటు క్రీడల్లోనూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు.ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 విజయవంతానికి క్రీడాకారులు, క్రీడాభిమానులు, యువత, ప్రజలందరూ భాగస్వాములు కావాలని మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు.
క్రీడల్లో తెలంగాణ సత్తా చాటుదాం.. ఖేలో ఇండియాను విజయవంతం చేద్దాం!

నిరుపేద కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

చేయూత పింఛన్లు లబ్ధిదారులకు పంపిణీ చేసిన మంత్రి సీతక్క!!



సికె న్యూస్ నవంబర్ 18 మహబూబాబాద్ జిల్లా (పతినిధి: మురళి
మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయం రైతువేదిక నందు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం చేయూత పింఛన్లు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క.. వారు మాట్లాడుతూ... అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి చేయూత పింఛన్లు అందజేసి నిరుపేద కుటుంబంలో ఆర్థికంగా వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యమని అన్నారు నేడు కొత్తగూడెం మండల కేంద్రంలో 391 మందికి పెన్షన్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సీతక్క
268 మందికి వితంతు పెన్షన్లు , 42 ఒంటరి మహిళలకు పెన్షన్లు, 81 మందికి వికలాంగుల పెన్షన్లు అధికారికంగా చెక్కులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్లా నారాయణరెడ్డి,
ఎంపీడీవో అనురాధ , తహసిల్దార్ రాజు ఆర్ ఐ పరమేశ్వర్ ఽ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బానోత్ రూఫ్ సింగ్, అన్ని గ్రామాల సర్పంచ్ ఽ ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు

ఉత్సాహంగా జిల్లా స్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీలు: విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేసిన అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు



సికె.న్యూస్..ఆదిలాబాదు: విద్యార్థుల్లో ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంపొందించేందుకు ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు అదనపు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లాలో ఈ పోటీలను పకడ్బందీగా నిర్వహించామని, ఇందులో భాగంగా తొలుత జిల్లాలోని 90 పాఠశాలలు, 17 కళాశాలల్లో నవంబరు 2 నుంచి 7వ తేదీ వరకు ప్రాథమిక స్థాయిలో పోటీలు నిర్వహించడం జరిగిందని వివరించారు. నవంబరు 10 నుంచి 13 వరకు నియోజకవర్గ స్థాయిలో పోటీలు జరిగాయని, ఇందులో ప్రతిభ కనబరిచిన ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాలకు చెందిన 61 మంది విద్యార్థులకు నేడు జిల్లా స్థాయి పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో జగదీశ్వర్ రావు, ఎన్నికల పర్యవేక్షణ అధికారిణి నలంద ప్రియ, నాయబ్ తహసీల్దార్లు మధుసూదన్, సూరజ్, ఇస్తారి, కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

6 గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం

- నాగార్జునసాగర్ డ్యామ్ డెడ్ స్టోరేజీ నీటిని ఏపీకి తరలించే ప్రయత్నాలను అడ్డుకోవాలి
- మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



జఎ న్యూస్ /నవంబర్ 18/మిర్యాలగూడ :ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలను, 420 హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం ఘోరంగా విఫలమైందని మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు విమర్శించారు. మిర్యాలగూడ పట్టణంలో రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బూటకపు హామీలతో గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ తెలంగాణ రాష్ట్ర ప్రజలను వంచించిందన్నారు.
అధికారంలోకి వచ్చి దాదాపు మూడు ఏండ్లు గడిచినా హామీల అమలులో చిత్తశుద్ధి పాటించలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యవసాయ రంగం కుదేలైంది. యువతకు ఉపాధి అవకాశాలు క్షీణించాయి.
రేవంత్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తోందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ హామీల ప్రతులను చించి చెత్తబుట్టలో వేసి నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా నాగార్జునసాగర్ డ్యామ్‌లో ఉన్న డెడ్ స్టోరేజీ నీటిని ఆంధ్రప్రదేశ్‌కు తరలించే ప్రయత్నాలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రైతుల సాగునీటి అవసరాలను, రాష్ట్ర ప్రయోజనాలను పక్కనపెట్టి నీటిని తరలించే ప్రయత్నాలు చేయడం సరికాదని అన్నారు. ఈ విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్న తీరుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్ర నీటి హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల హక్కులు, రైతుల ప్రయోజనాల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతామని భాస్కర్ రావు హెచ్చరించారు. కార్యక్రమంలో టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహ రెడ్డి, యూసుఫ్, దుర్గంపూడి నారాయణ రెడ్డి,ధనావత్ చిట్టిబాబు నాయక్, ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి,ఇలియాస్ ఖాన్, మట్టపల్లి సైదయ్య యాదవ్,నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, వీరకోటిరెడ్డి, పెద్ది శ్రీనివాస్ గౌడ్, మాజీద్, దైద సత్యం, పెండ్యాల పద్మ, గుడిసె దుర్గా ప్రసాద్, సందేషి అంజన్ రాజు,మర్రి అంజిబాబు,యర్రమళ్ళ దినేష్, ఎర్ర శ్రీను, పశ్యా శ్రీనివాస్ రెడ్డి, గంగుల బిక్షం యాదవ్, నంద్యాల శ్రీరాం రెడ్డి, ప్రసాద్, పులి జగదీష్, పేరాల కృపాకర్ రావు,పునాటి లక్ష్మీనారాయణ, ప్రకాష్ నాయక్, ఎండి.షోయబ్, వేలిచేటి రామకృష్ణ, శిరసన గండ్ల ఈశ్వర చారి,మజ్జిగపు సుధాకర్ రెడ్డి, కట్టా మల్లేష్ గౌడ్, జేరిపోతుల రాములు గౌడ్, దస్రు నాయక్, ధనావత్ వెంకటేశ్వర్లు నాయక్, మాలవాత్ రవీందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

గార్ల మండలం చేయూత లబ్ధిధారులకు మంజూరు పత్రాలు కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



సీకే న్యూస్ ప్రతినిధి ఇల్లందు (జి కళ్యాణ్) గార్ల మండలంలోని 487మంది చేయూత లబ్ధిధారులకు28మంది కళ్యాణ లక్ష్మీ లబ్ధిధారులకు గౌరవ ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా మంజూరు పత్రాలు,చెక్కులు అందచేత పేద బడుగు,బలహీన వర్గాల కోసం దేశంలో ఆలోచన చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే-ఎమ్మెల్యే కనకయ్య అర్హత కలిగి ఉండి చేయూత ఫించన్ మంజూరు కాని లబ్ధిధారులందరికి కుడా ఇస్తాం, ఎవరు అధైర్య పడవల్సిన అవసరం లేదు తెలంగాణ తెచ్చాం అని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ నాయకుడు భవిష్యత్ లో కనుమరుగే తప్ప వారికి భవిష్యత్ లేదు ఇల్లందు నియోజకవర్గానికి గొదావరి జలాలు తెస్తానని మోసం చేసిన ఘనత కెసిఆర్ ది గత పదేళ్ళ పాలన లో పేదోడిని పట్టించుకోలే,రేషన్ కార్డులు, ఫించన్లు,ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వలే బిఆర్ఎస్ మాజీ మంత్రి కెటిఆర్ గారు అర్ధం లేకుండా మాట్లాడుతారు,వారు ఒకటి తెలుసుకోవాలి గడ్డం పెంచినంత మాత్రన రేవంత్ రెడ్డి కాలేరు, అధికారంలోనికి రాలేరు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్, దేశాన్ని పారిపాలిస్తున్న బిజేపి ఉన్నవారికి మేలు చేయడం తప్ప పేదలకు చేసింది శూన్యం దేశాన్ని పారిపాలిస్తున్న బిజేపి సంస్థలను ప్రవేట్ పరం చేయడమే కాకుండా ఉన్నత వర్గాలకు మేలు చేసే విధంగా పరిపాలన కొనసాగిస్తా ఉంది తెలంగాణ రాష్ట్రంలోని పేదలందరికీ చేదుడు వాదోడుగా నిలబడి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక నాయకుడు రేవంత్ రెడ్డి మాత్రమే ప్రజలందరూ ఆలోచన చేయాలి ప్రజా ప్రభుత్వంలో నూతనంగా ఒంటరి మహిళ, వితంతువు,దివ్యాంగులకు నూతనంగా మంజూరు చేసిన చేయూత ఫించన్ లలో భాగంగా గార్ల మండలంలోని 487 మంది లబ్ధిదారుల మంజూరు పత్రాల పంపిణీ ఎంపీడీవో కార్యాలయం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మండలంలోని చేయూత లబ్ధిదారులందరికీ మంజూరు పత్రాలను పంపిణీ చేసి వారితోపాటు ప్రజా ప్రభుత్వంలో పేదింటి ఆడబిడ్డ పెళ్ళిక అండగా నిలవాలని ఉద్దేశంతో ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పేరిట అందజేసే చెక్కులను 28 మంది లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఇల్లందు నియోజకవర్గం శాసనసభ్యులు కోరం కనకయ్య ఈ కార్యక్రమంలో గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు
గార్ల మండలం కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్,స్థానిక సర్పంచ్ పార్వతి హతిరాం,శ్రీ శక్తి అవార్డు గ్రహీత శంషాద్ బేగం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భుక్యా నాగేశ్వరరావు,మాజీ జెడ్పిటిసి ఝాన్సీ,సర్పంచుల సంఘం అధ్యక్షులు రాంసింగ్,పలు గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

టీకా కార్యక్రమాన్ని పరిశీలించిన డివిఎల్ఎం రమణ.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. ది 18 11 26న చింతకాని పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన టీకా కార్యక్రమాన్ని జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ రమణ పరిశీలించడం జరిగినది రికార్డులను వ్యాక్సిన్ ను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేయనైనది నవజాత శిశు సంరక్షణ కార్యక్రమంలో భాగంగా ఆశాలు, ఏఎన్ఎంలు హెచ్ బి ఎన్ సి విజిట్స్ చేసి గర్భిణీలకు తల్లులకు సకాలంలో అవగాహన కల్పించడం, అస్వస్థతను గుర్తించడం చికిత్సను అందించడం రిఫరల్ చేయటం ఫాలోఅప్ చేయడం ద్వారా తగ్గించవచ్చని కావున సిబ్బంది ఈ సూచనలను పాటించాలని తెలియజేయునైనది. టీకాలు అందించిన తర్వాత శిశువు ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాలని సూచించనైనది. నూరు శాతం టీకా లక్ష్యసాధన దిశగా పనిచేయాలని సూచించనైనది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ సూపర్వైజర్ ఇస్మాయిల్, ఏఎన్ఎంలు ఆశలు పాల్గొన్నారు.

సికె.న్యూస్. నేరడిగొండ:నేరడిగొండ టోల్ ప్లాజా సమీపంలో ప్రమాదం.లారీ సైకిల్ మోటార్ ఢీకొనడంతో గుత్పాల మాజీ గ్రామ సర్పంచ్ రవి అక్కడికక్కడే మృతి చెందాడు ఆయన మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు కన్నీరు మున్నూరు అయ్యారు ఆయన గత ఐదు సంవత్సరాలు గ్రామ సర్పంచ్ గా విధులు నిర్వహించి గ్రామంలో మంచి పేరుగా ఉన్న వ్యక్తిగా నిలిచారు ఆయన మృతితో గ్రామంలో విషయాలు అలుముకున్నాయి



వివాహ విందులో నాయకుల సందడి.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.మండలంలోని నాగులవంచ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ కుమారుడు మోహన్ వివాహ వేడుకలను పురస్కరించుకుని బుధవారం వంకాయలపాటి రామయ్య ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన వివాహ విందు కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వరుడు మోహన్‌కు నాయకులు, గ్రామ ప్రముఖులు ముందస్తు వివాహ శుభాకాంక్షలు తెలియజేసి, నూతన దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మత్తేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, డైరెక్టర్ బందేల నాగార్జున్, విశ్రాంత గెజిటెడ్ ఉపాధ్యాయులు అంబటి శాంతయ్య,
యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలస్యం శంకర్, గ్రామస్తులు వంకాయలపాటి కల్యాణ్, ఎండీ కాశీం, శీలం స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల సాగుతో రైతులకు నిరంతర ఆదాయం

- తక్కువ నీటితో అధిక ఆదాయం ఇచ్చే పంటలను ప్రోత్సహించాలి
- ఐటీడీఏ పీఓ మంద మకరందు



సికె.న్యూస్. ఆదిలాబాద్:గిరిజన రైతులు ఉద్యాన పంటల సాగు చేపట్టి ఏడాది పొడవునా స్థిరమైన ఆదాయం పొందేలా ప్రోత్సహించాలని ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు అధికారులను ఆదేశించారు.బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని ఉద్యాన శాఖ నర్సరీని సందర్శించిన ఆయన షేడ్ నెట్, నెట్‌హౌస్‌లలో సాగు చేస్తున్న మునగ, వెదురు, కరోండా, డ్రాగన్ ఫ్రూట్ తదితర మొక్కలను పరిశీలించారు. ఐటీడీఏ, గ్రామీణాభివృద్ధి, ఉద్యాన శాఖల సమన్వయంతో గిరిజన రైతులకు షేడ్ నెట్‌లు అందించేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని జిల్లా ఉద్యానవన అధికారి గుడిమల్ల సందీప్ కుమార్‌కు సూచించారు.మామిడి తోటలో అంతర పంటగా సాగు చేస్తున్న టమాటా పంటను పరిశీలించి, అంతర పంటల సాగుతో రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా తక్కువ నీటితో అధిక ఆదాయం అందించే ఆయిల్ పామ్, కూరగాయలు, మల్బరీ తదితర పంటల సాగును ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు.గిరిజన రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై శిక్షణ అందిస్తూ, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారిణి అలేఖ్య, సిబ్బంది పాల్గొన్నారు.

460 మంది లబ్ధిదారులకు పింఛన్లు, మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ కార్యక్రమం

మారుమూల గిరిజన గ్రామాలకు సంక్షేమ పథకాలు చేరవేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం -- ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



సి కే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీం:ఈరోజు వాజేడు మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన పింఛన్లు మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 460 మంది లబ్ధిదారులకు పింఛన్లు మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ముఖ్యంగా మారుమూల గిరిజన గ్రామాల్లో నివసించే పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు అండగా నిలుస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించడం అభినందనీయమని అన్నారు.అలాగే అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. పేదల కష్టాలను గుర్తించి, వారి అవసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం ప్రజలకు భరోసా కల్పిస్తోందని తెలిపారు.రాష్ట్రంలోని మారుమూల గిరిజన ప్రాంతాలైన వాజేడు వంటి గ్రామాలకు సైతం ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు.
ప్రజా ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తూ, సంక్షేమం మరియు అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నూతన పెన్షన్ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ -- లబ్ధిదారుల్లో హర్షం



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 18.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు మంజూరైన నూతన ఆసరా పెన్షన్లకు సంబంధించి లబ్ధిదారులకు పెన్షన్ ప్రొసీడింగ్ పత్రాలను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి అర్హులకు పెన్షన్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మండలంలోని ముద్దాపురం గ్రామంలో నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ రామ్ రెడ్డి పెన్షన్ ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. అదేవిధంగా మొగిలిపాక గ్రామంలో నూతన పెన్షన్ లబ్ధిదారులకు గ్రామ అభివృద్ధి ప్రదాత, పులిపలుపుల రాములు గౌడ్, జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి, గ్రామ కార్యదర్శి చేతుల మీదుగా పెన్షన్ ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు.నూతనంగా పెన్షన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆదివాసీ సంక్షేమ పరిషత్ భద్రాచలం లో ఆదివాసీ యువకుడు హత్యకు కారకులైన సత్యసాయి రెసిడెన్సి యాజమాన్యం వారిని కఠినంగా శిక్షించాలి



సి కె న్యూస్ ప్రతినిధి ఇల్లందు (జి కళ్యాణ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో చనిపోయిన యువకుడు తెల్లం శరత్ కుటుంబానికి తగిన న్యాయం చెయ్యాలి సోలం హరి శంకర్ ఆదివాసీ సంక్షేమ పరిషత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంయుక్త కార్యదర్శి భద్రాచలం కేంద్రం లో సత్య సాయి రెసిడెన్సి లార్జీ దగ్గర రూమ్ సోమవారం రాత్రి కోసం వెళ్లిన ఆదివాసీ కుటుంబానికి చెందిన తెల్లం శరత్ ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అరపరెడ్డిపల్లి , యువకుడిని దారుణంగా కొట్టి హత్య చేయడం జరిగింది. మొన్న హైదరాబాద్ నగరంలో మా ఆదివాసీ మహిళను, నేడు మా ఆదివాసీ యువకుడిని దారుణంగా హత్య చేశారు. భద్రాచలం అంటే ఆదివాసి ఉద్యమాలకు కేంద్ర బిందువు మరియు ఆదివాసీల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఐటిడిఎ ఉన్న భద్రాచలం మాకు ప్రత్యేకమైన ప్రాంతం, నేడు అలాంటి చోట మా ఆదివాసీ ప్రాణాలకు రక్షణ లేకుండా పోయే ,మా ఆదివాసీ ప్రజానీకం పై జరుగుతున్న హత్యలను తీవ్రంగా ఖండిస్తున్న. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అలాగే తెల్లం శరత్ హత్య పై ఉన్నత పోలీస్ అధికారులు పూర్తి స్థాయిలో సమీక్షించాలని హత్య చేసిన వ్యక్తులను ంఎ ,ర్, చట్టాల ద్వారా మరియు తదితర చట్టాల ద్వారా కఠినంగా శిక్షించాలని అలాగే హత్యకు ప్రధాన కారకులు ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టానికి విరుద్ధంగా బహుళ వ్యాపార భవనాలను నిర్మించి వ్యాపారాలు చేస్తున్న సత్యసాయి రెసిడెన్సి లాడ్జి యజమాన్యంపై అధికారులు తగిన చర్యలు తీసుకొని వారి బహుళ అంతస్తుభవనాన్ని పూర్తిగా సీజ్ చేయాలని హత్యకు గురైన ఆదివాసి యువకుడు కుటుంబానికి లాడ్జి యజమాన్యం ద్వారా తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని బాధ్యత కుటుంబానికి తగిన న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ సంఘం ద్వారా ప్రభుత్వ అధికారులను మరియు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

వలిగొండ మండలంలో 1,105 మందికి చేయూత పింఛన్లు

పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.





సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 18 :వలిగొండ మండలంలో నూతనంగా చేయూత పింఛన్లు మంజూరైన 1,105 మంది లబ్ధిదారులకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ రోజు సాయి గణేష్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మంజూరు పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యత అని, ఆ బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో నిర్వర్తిస్తోందని అన్నారు. పింఛన్ కోసం అర్హులైన వారు నాయకుల చుట్టూ, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండకూడదని, అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పటికీ అనేకమంది అర్హులకు పింఛన్లు అందించడంలో విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, గతంలో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ప్రజల అవసరాలు, పేద కుటుంబాల సంక్షేమమే ముఖ్యంగా మా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, భువనగిరి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సహదేవ్ పట్టణ అధ్యక్షులు జానకిరాములు జూఖిం చైర్మన్ గరిసె రవి గారు, స్థానిక సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి గారు , వేములకొండ శ్రీ మత్స్యగిరి దేవస్థాన చైర్మన్ తుమ్మల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,అన్ని గ్రామాల సర్పంచులు,మాజీ ప్రజాప్రతినిధులు,జూఖిం వైస్ చైర్మన్, డైరెక్టర్లు, ఇతర నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు....

మాజీ సర్పంచ్ ఆకుల సిద్ధిరాములు కుటుంబాన్ని పరామర్శించిన,

మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళరావు

(సీ కే న్యూస్) చేగుంట/చేగుంటమండలం,చందాయిపేట
గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల సిద్ధిరాములు గత శుక్రవారం మృతి చెందారు వారు చేగుంట మండల మాజీ జడ్పీటీసీ, చందాయిపేటలో మూడు పర్యాయాలు సర్పంచ్ గా ఆకుల సిద్ధిరాములు పని చేసినారు,వారి కుటుంబ సభ్యులను చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ తాడేం వెంగళరావు బుధవారం పరామర్శించారు; చందాయిపేటలోని సిద్ధిరాములు స్వగృహానికి వెళ్లిన ఆయన చిత్రపటానికి నివాళులర్పించి, వారికుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు; ఈ సందర్భంగా సిద్ధిరాములు ప్రజాప్రతినిధిగా చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల ఏఏంసి చైర్మెన్ వెంగళరావు, గ్రామ ఉప సర్పంచ్ నాగేష్, గ్రామ పెద్దలు సాయిబాబా, మండల్ చేగుంట మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ముజమిల్,ఆంజనేయులు, యూత్ అధ్యక్షుడు మోహన్, అంజగౌడ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



మధిర నియోజకవర్గం స్థాయి ఎలక్ట్రోరల్ లిటరసీ క్విజ్ లో జిల్లాకు ఎంపికైన భరత్ స్కూల్ విద్యార్థి.



మధిర నవంబర్ 18(సికె న్యూస్) మధిర నియోజకవర్గం క్విజ్ పోటీలలో తహసిల్దార్ ఉ శ్రీనివాస్ సమక్షంలోక్విజ్ కాంపిటీషన్...ప్రభుత్వ ఉన్నత పాఠశాల టివిఎం మెయిన్ రోడ్-మధిరనందు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో
క్విజ్ కాంపిటీషన్లో జె. మోక్షిత్ కృష్ణ నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించిలి జిల్లా స్థాయికి ఎంపికైనాడు వీరిని మరియు వీరికి సహకరించిన సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు రామడుగు.గణేష్ భద్రం, పాఠశాల డైరెక్టర్ విద్యాలత వెంకటరెడ్డి మరియు ప్రిన్సిపల్ జింకల కోటేశ్వరరావు, డీన్ రవీందర్ రెడ్డి ప్రైమరీ ప్రిన్సిపల్ టి ఉమ ఇన్చార్జి ప్రవంతి మేడం ప్రీ ప్రైమరీ ఇన్చార్జి ప్రియాంక మేడం మరియుఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారుడ

మొగిలిపాక బాధిత కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలిచిన పులిపలుపుల రాములు గౌడ్

రూ.5 వేల ఆర్థిక సాయం అందజేత -- అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులకు పరామర్శ



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబరు 18.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన జడిగే సత్తమ్మ అకాల మరణం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రూ ఫౌండేషన్ అధినేత పులిపలుపుల రాములు గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణవార్త తెలుసుకున్న వెంటనే హైదరాబాద్ నుంచి గ్రామానికి చేరుకుని మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. అంతేకాకుండా స్వయంగా అంతిమయాత్రలో పాల్గొని కుటుంబానికి అండగా నిలిచారు. పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉండటమే నిజమైన ప్రజాసేవ అని తన సేవా గుణంతో చాటుకున్నారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలిచిన రాములు గౌడ్ మానవతా దృక్పథాన్ని గ్రామస్తులు, స్థానిక పెద్దలు అభినందించారు. మృతురాలి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించిన ఏఎన్ఎస్ నాయకులు



సీకే న్యూస్, వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీం:ఏజెన్సీ రీ సర్వేలో గిరిజనులకు న్యాయం చేయాలి ఈ రోజు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును ఏఎన్ఎస్ ఆదివాసి నవనిర్మాణ సేనా నాయకులు కలిశారు.పట్టాలో ఎక్కని భూములు ఎక్కించాలి ఏజెన్సీ ప్రాంతంలో జరుగుతున్న రీ సర్వేలో గిరిజనులు సాగు చేసుకుంటున్న పట్టాలో ఎక్కని భూములను పట్టాలో ఎక్కించాలని కోరారు.ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలిగిరిజనేతరుల ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూమిని ప్రభుత్వం స్వాధీనపరుచుకోవాలని, అనుభవదారు కాలంలో గిరిజనేతరుల పేర్లను తొలగించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.పీసా గ్రామసభ లేకుండా సర్వే వద్దు పీసా గ్రామసభ నిర్వహించకుండా భూసర్వేలు చేయకూడదని, వలస గిరిజనేతరులకు ఇంటి పన్నులు, కరెంట్ మీటర్లు ఇవ్వకూడదని, ఇచ్చిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఏఎన్ఎస్ నాయకులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు.ఏఎన్ఎస్ ఆదివాసి నవనిర్మాణ సేనా ములుగు జిల్లా అధ్యక్షులు ఎట్టి విద్యాసాగర్, ఏఎన్ఎస్ సోషల్ మీడియా ప్రతినిధి పాయం అజయ్, మండల కార్యదర్శి తలడి ప్రసాద్, మండల కార్యదర్శి కోరం మనోజ్, పాయం అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఏడాది కాలంలోనే బీరంగూడ గుట్టపై అయ్యప్ప ఆలయ నిర్మాణం పూర్తి

ఈ నెల 22న శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామివారి చేతుల మీదుగా ప్రతిష్ఠాపన మహోత్సవం



అమీన్పూర్, నవంబర్ 18(సీ కే న్యూస్):సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండలం బీరంగూడ గుట్టపై శ్రీ అయ్యప్ప స్వామి నూతన దేవాలయ నిర్మాణం పూర్తై ప్రతిష్ఠాపన మహోత్సవానికి సిద్ధమైంది. గత ఏడాది కార్తీక మాసంలో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగిన ఆలయ నిర్మాణ పనులు ఏడాది కాలంలోనే పూర్తయ్యాయి. ఈ నెల 22వ తేదీన శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామివారి చేతుల మీదుగా అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఐదు రోజుల పాటు శ్రీ అయ్యప్ప దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కొల్లూరు మల్లేష్ మాట్లాడుతూ, ఆలయ నిర్మాణం కోసం ఎన్నో సంవత్సరాలుగా ప్రయత్నాలు కొనసాగాయని, చివరకు తాను ముందుకు వచ్చి కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, అయ్యప్ప భక్తులు, స్థానిక ప్రజల సహకారంతో ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రతిష్ఠాపనకు సిద్ధం చేసినట్లు తెలిపారు. సుమారు రూ.4 కోట్ల వ్యయంతో ఆలయ నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు.ఆలయంలో ప్రత్యేక ఆకర్షణగా పది నిమిట్టాంబడి మెట్లు ఏకశిలతో నిర్మించడం నిలుస్తుందని పేర్కొన్నారు. వరంగల్ నుంచి ప్రత్యేకంగా ఏకశిలను తీసుకువచ్చి ఆలయ ప్రాంగణంలోనే మెట్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ విశేషం ఆలయానికి ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రాధాన్యత తీసుకురావడంతో పాటు భక్తులకు విశేష అనుభూతిని కలిగిస్తుందని అన్నారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన స్థానిక ప్రజాప్రతినిధులు, అయ్యప్ప స్వాములు, భక్తులు, కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆలయ వైస్ ప్రెసిడెంట్ ఎడ్ల రాజమల్లేష్, జనరల్ సెక్రెటరీ తుమ్మల ప్రతాప్ రెడ్డి, కమిటీ సభ్యులు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా, రాజకీయాలకు తావివ్వకుండా అందరి సహాయ సహకారాలతో ఇంతటి మహత్తర ఆలయ నిర్మాణం చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. బీరంగూడ గుట్టపై ఇప్పటికే పరమేశ్వరుడు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలు ఉండగా, ఇప్పుడు హరిహర పుత్రుడు శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం కూడా నిర్మాణం కావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని, అందరి సహకారంతో ఏడాది కాలంలోనే ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రతిష్ఠాపనకు సిద్ధం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.హరిహరుల క్షేత్రంగా విరాజిల్లుతున్న బీరంగూడ గుట్టపై అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణం ఈ ప్రాంతానికి మరింత ఆధ్యాత్మిక వైభవాన్ని చేకూర్చనుందని అన్నారు. ఈ మహత్తర కార్యక్రమానికి సహకరించిన అయ్యప్ప భక్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు, ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతిష్ఠాపన మహోత్సవానికి భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దివ్య ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

గుడి పేరుతో రాళ్ళగుట్ట తొలగింపు, భూ కబ్జా

- కాప్రా ఎమ్మార్వో, జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు
- జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ వికలాంగుల కాలనీ కమిటీ



సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :జవహర్ నగర్ లోని వికలాంగుల కాలనీలో గల హిందూ, ముస్లిం స్మశాన వాటికల రహదారిని అడ్డగించి, గుడి పేరుతో రాళ్ళగుట్టను అక్రమంగా తొలగిస్తూ, ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్, నయా ఈద్గా (స్మశాన వాటిక) కమిటీ బాధ్యులు 2026, నవంబర్-18, బుదవారం రోజు కాప్రా మండల తహసీల్దార్ గారికి, జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ. గారికి వేరు వేరుగా ఫిర్యాదు పత్రాలు సమర్పించారు. కీసర సర్కిల్, జవహర్ నగర్ జి.హెచ్.ఎం.సి. పరిధిలో గల వికలాంగుల కాలనీలో హిందూ, ముస్లిం స్మశాన వాటికలు ఉన్నాయని, ఆ స్మశాన వాటికలకు వెళ్ళే రహదారిని ఇద్దరు వ్యక్తులు అడ్డగిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకున్న, అక్కడ ఉన్న పెద్ద కొండ రాళ్ళ గుట్టను తొలిచి, అక్రమంగా మట్టిని తరలిస్తూ, భూమిని ఆక్రమించుకుంటున్నారని గుర్తుచేశారు. ఇది పర్యావరణానికి నష్టం కలిగించడమే కాకుండా ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టడమేనని వారు ఆరోపించారు.

దీనిని అడ్డుకున్న కమిటీ సభ్యులపై మతం, గుడి పేరుతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని, గుడి కట్టడానికి దేనికైనా సిద్ధం, అయోధ్యలో రాముడి గుడినే కట్టుకున్నామని అని ఇక్కడ కట్టలేమా? అని మతతత్వ దోరణిని ప్రదర్శించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఏ అధికారి అడ్డుకుంటాడో చూస్తాం అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ భూమిని తమ సొంత భూమిగా చెప్పుకుంటూ, నిలదీసిన వారిపై నకిలీ డాక్యుమెంట్లతో విరుచుకు పడుతున్నారని అన్నారు. దీని వల్ల ఇరు వర్గాల మధ్య మత విద్వేషాలు పెరిగి, శాంతి భద్రతలకు భంగం కలిగే ప్రమాదం ఉందని, కమిటీ బాధ్యులు అందోళన వ్యక్తం చేశారు. సదరు భూమి ప్రభుత్వ భూమియా, ప్రైవేటు భూమియా అని సర్వే చేయించి, అనుమతులు లేకుండా జరుగుతున్న రాళ్ళగుట్ట తొలగింపు, మట్టి తరలింపును వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. స్మశాన వాటికలకు వెళ్ళే రహదారిని యథావిధిగా పునరుద్ధరించి, నకిలీ డాక్యుమెంట్లతో ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతున్న అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. రాజకీయ, హత్యా బెదిరింపులకు గురౌతున్న కమిటీ సభ్యులకు రక్షణ కల్పించి, శాంతి భద్రతలకు భంగం కలగకుండా చూడాలని కోరారు. పై ఫిర్యాదులకు ఆధారంగా వీడియో క్లిప్పింగులను కూడా జతచేసి, అధికారులకు సమర్పించినట్లు కమిటీ బాధ్యులు తెలిపారు. ఈపై కార్యక్రమంలో సయ్యద్. ముబాబషీర్ అలియాస్ అబ్బు, సయ్యద్, ఎండి గౌస్, మదర్ తెరిసా-లెప్రసీ కాలనీ అధ్యక్షులు మరియు చంద్రపురి కాలనీ డివిజన్ -2 కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బూడిద. వెంకటేష్, ూ.×.ళీ.ఒ.ఖ. రాష్ట్ర అధ్యక్షులు మరియు ఆదర్శనగర్ కాలనీ అధ్యక్షులు. మల్లేష్
తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

అర్హులైన ప్రతి పేదవాడికి చేయూత పింఛన్ అందించడమే లక్ష్యం..

- సంక్షేమంతో పాటు మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న ప్రజా ప్రభుత్వం : మంత్రి వివేక్ వెంకటస్వామి..
- పేదల జీవితాల్లో పింఛన్లు కొండంత భరోసా..
- అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తాం.. పటాన్ చెరు నియోజవర్గ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం : నీలం మధు ముదిరాజ్..



గుమ్మడిదల, నవంబర్ 18(సీ కే న్యూస్):అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందించి పేద కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. పేదల జీవితాల్లో ఆర్థిక భరోసా నింపడంతో పాటు వారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. గుమ్మడిదల జీసీఎన్ గార్డెన్స్ లో నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామితో పాటు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్, పటాన్ చెరు ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. పింఛన్లు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న సామాజిక భద్రత అని పేర్కొన్నారు. అర్హతే ప్రామాణికంగా రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ విధానమన్నారు. పేదల సంక్షేమం, ప్రజల ఆరోగ్యం, నాణ్యమైన విద్య, మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందని అన్నారు. నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, విద్య, వైద్య సదుపాయాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పేద కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడేలా వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో రాణించి ఆర్థిక స్వావలంబన సాధించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు అభివృద్ధి చెందితే కుటుంబాలు, సమాజం అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పింఛన్లు ఎంతో ఆసరాగా నిలుస్తాయని, నెలనెలా అందే ఆర్థిక సహాయంతో వారు ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. గతంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న పేద కుటుంబాలకు పింఛన్లు కొండంత అండగా నిలుస్తాయని అన్నారు.

ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సంక్షేమ పాలన అందిస్తోందని, ముఖ్యంగా బలహీన వర్గాలు, మహిళలు, వృద్ధుల అభ్యున్నతికి కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి గడపకు చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. గతంలో ఇందిరమ్మ చొరవతో పటాన్ చెరు ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పటాన్ చెరు ప్రాంతాన్ని శరవేగంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలతోపాటు గ్రామాలలో మౌలికవసతుల కల్పనకు పెద్దపీటవేస్తూ విరివిగా నిధులు ఇస్తున్నామని స్పష్టం చేశారు. గుమ్మడిదల ప్రాంత అభివృద్ధితో పాటు పటాన్ చెరు ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

పంచాయతీ కార్యదర్శిపై దాడికి యత్నం.. వ్యక్తిపై కేసు నమోదు



విధులకు ఆటంకం.. అసభ్య పదజాలంతో దూషించి బెదిరింపులు

సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు నవంబర్ 18 2026: గ్రామ పంచాయతీ కార్యదర్శిపై దాడికి యత్నించి, అసభ్య పదజాలంతో దూషిస్తూ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై ఏన్కూరు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఏన్కూరు మండలంలోని బురద రాఘవాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న కంచర్ల కోటేశ్వరరావు బుధవారం మధ్యాహ్నం సుమారు 3.30 గంటల సమయంలో విధుల్లో ఉండగా, అదే గ్రామానికి చెందిన బాదావత్ రామదాస్ కార్యాలయానికి వచ్చి ఆయనను అసభ్య పదజాలంతో దూషించడంతో పాటు దాడికి యత్నించి, బెదిరింపులకు పాల్పడినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విధి నిర్వహణకు ఆటంకం కలిగించడంతో పాటు దాడికి యత్నించినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏన్కూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రభుత్వ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్న సమయంలో వారిపై దాడులకు పాల్పడటం, బెదిరించడం, విధులకు ఆటంకం కలిగించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కారుకు రోడ్డు ప్రమాదం

తృటిలో తప్పిన పెను ప్రమాదం.. ఇద్దరికి స్వల్ప గాయాలు


షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూరు సీకే న్యూస్ ప్రతినిధి 18:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ ప్రయాణిస్తున్న ఇన్నోవా కారు రోడ్డు ప్రమాదానికిగురైంది.

ఈప్రమాదంలో,ఎమ్మెల్సీతో,పాటుఆయన భార్యకు పెను ప్రమాదం తప్పగా, కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటన కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది.కొత్తూరు సీఐ బి. నాగార్జున రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తన భార్య ఇందూజ, తమ్ముడు చాణక్య రావుతో,కలిసి,తిరుమల,శ్రీవారిదర్శనానికి వెళ్లి తిరిగి హైదరాబాద్‌కు వస్తున్నారు. ఈ క్రమంలో కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని జహంగీర్ పీర్ దర్గా కూడలి వద్ద బైపాస్ రోడ్డుపైకి చేరుకోగానే కేశంపేట వైపు నుంచి కోళ్ల లోడుతో కొత్తూరు పట్టణంలోకి వెళ్లేందుకు రోడ్డు దాటుతున్న మినీ డీసీఎం వ్యాన్, ఎమ్మెల్సీ ప్రయాణిస్తున్న కారును ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఆయన భార్య ఇందూజకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే కారులో ముందు భాగంలో కూర్చున్న ఆయన తమ్ముడు చాణక్య



రావు, డ్రైవర్ నవీన్ రెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న కొత్తూరు ఎస్‌హెచ్‌ఓ నాగార్జున రెడ్డి పోలీసు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదంపై విచారణ చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. డీసీఎం డ్రైవర్ నాగేష్‌ను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.చాణక్య రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. డీసీఎం డ్రైవర్ నిర్లక్ష్యం, అజాగ్రత్త, అతివేగమే ప్రమాదానికి కారణమై ఉండవచ్చని,ప్రాథమికంగా,అనుమానిస్తున్నట్లు వెల్లడించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై అవగాహన సదస్సు



రేపటి నుంచి దరఖాస్తుల స్వీకరణ.. ప్రజలకు పథకంపై అవగాహన కల్పించాలని అధికారుల సూచన!

మల్దకల్ నవంబర్ 18 : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల గ్రామ ప్రజలకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించి రేపటి నుంచి దరఖాస్తుల స్వీకరణ చేపట్టనున్న నేపథ్యంలో సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గౌరవ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, రేషన్ డీలర్లు, జీపీ ఓలకు పథకానికి సంబంధించిన విధివిధానాలు, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియపై అవగాహన కల్పించారు.ఈ అవగాహన సదస్సుకు ఎంపీడీవో (వ్రీణూ), ఎంపీవో (వ్రీూ), రెవెన్యూ సీనియర్ సహాయకులు హాజరయ్యారు. పథకానికి సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు వివరించి, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను సమన్వయంతో నిర్వహించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశారు.

రామకృష్ణాపురం గ్రామంలో ఘనంగా చేయూత పెన్షన్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ..



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.రామకృష్ణాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా అమలు చేసిన చేయూత పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో నూతనంగా మంజూరు అయిన పెన్షన్ లబ్ధిదారులకు పట్టాలను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాదె నాగలక్ష్మి ఉప సర్పంచ్ గాదే రామారావు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బల్లెం చిన్న పుల్లయ్య సీనియర్ నాయకులు తిరుపతి గోవిందరావు తూము అంజయ్య కొర్లపాటి అంజి .యాదయ్య కన్నెబోయిన సీతారామయ్య చౌదం సత్యం పిల్లి శ్రీను పోతురాజు శ్రీను జంగం వెంకటరత్నం శీలం బలరాం గండారపు వెంకటేశ్వర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులకు చేయూత పెన్షన్ మంజూరు పత్రాలను అందజేసినారు. లబ్ధిదారులకు ప్రతి నెల నెల ఆర్థిక సహాయం అందడంతో వారి జీవనానికి లభించునుంది సంక్షేమ పథకాలను అందించడమే మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు పెన్షన్ పత్రాలు అందుకున్న ప్రతి లబ్ధిదారుల ముఖములో ఆనందంతో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని బట్టి విక్రమార్క ని ముఖ్యమంత్రిగా చూడాలని వారు సంతోషం వ్యక్తపరిచారుం

వంకాయలపాటి విందు కార్యక్రమంలో.... సి పి ఐనాయకులు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని:కామ్రేడ్ సీతయ్య మనవడు బి ఆర్ యస్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ - సుజాత గార్ల కుమారుడు మోహన్ కృష్ణ వివాహ వేడుకల సందర్భంగా బుధవారం నాగులవంచలో వంకాయలపాటి రామయ్య ఫంక్షన్ హాల్ లోఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో సీపీఐ నాయకులు పాల్గొన్నారు. కాబోయే నూతన వరుడు వంకాయలపాటి మోహన కృష్ణ కు సీపీఐ నాయకులు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూఅ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పర్చా రాంచందర్ రావు, సీపీఐ నాయకులు చింతల రమేష్, బూర మనోజ్ , ఎనిశెట్టి రాజేశ్వరరావు, భైరబోయిన హనుమంతరావు, ఆర్యవైశ్య సంఘ నాయకులు వెచ్చా మంగయ్య తదితరులు పాల్గొన్నారు.